చైతన్యరథం
సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

### సీఎం చంద్రబాబు పనితీరు భేష్

- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం
- కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్

11

# భవిష్యత్తుపై కలలుగనండి

## ఉన్నతస్థానాల కోసం కష్టపడాలి



- నిరంతరం నేర్చుకోవడమే విజయమార్గం
- విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి
- వ్యసనాలు, వక్రమార్గాలకు దూరంగా ఉండండి
- పేరెంట్స్-టీచర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు పిలుపు

2



- పిల్లల భవిష్యత్ పేరెంట్స్, టీచర్స్ చేతిలోనే..
- ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత మాది
- డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాం
- బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించిన సీఎం
- విద్యార్థులతో కలిసి.. సహపంక్తి భోజనం




విద్యుత్ ఉత్పత్తే కాదు..

## ఆదా కూడా ముఖ్యమే

- ఊర్జావీర్.. ఇంటి నుంచే ఆదాయానికి మార్గం
- తలసరి విద్యుత్ వినియోగం.. ఆ రాష్ట్ర ప్రగతికి చిహ్నం
- గత ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు
- ఇంధన రంగం సమర్థతను పెంచి ఛార్జీల భారం లేకుండా చేస్తాం

వివరాలు 3,4లో..

- గ్రీన్ ఎనర్జీ, సౌర, పవన విద్యుత్‌ను ప్రోత్సహిస్తున్నాం
- ఎనర్జీ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం.
- వచ్చే ఐదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు
- ఏడు లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు
- 2047 నాటికి ప్రజల ఆదాయం 15 రెట్లు పెరిగేలా చూస్తాం
- ఏపీ-ఇంధన సామర్థ్య కార్యక్రమం-ఊర్జా వీర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

మెగా డీఎస్సీ ద్వారా..

## ఆరునెలల్లో టీచర్ పోస్టుల భర్తీ!



- ఈ సందడి చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లుగా ఉంది
- సీఎం చంద్రబాబు ఆలోచనలతో ఏపీ మోడల్ విద్యావ్యవస్థ
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు
- మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో మంత్రి లోకేష్

5

కష్టాల కడలిలో అక్కాచెల్లెళ్లు..

## అన్నలా అండగా మంత్రి లోకేష్

- యువగళం పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి
- కోవిడ్ మహమ్మారితో తండ్రిని, ఆస్తిని కోల్పోయిన అక్కాచెల్లెళ్లు
- యువగళంలో కలిసి చదువుకు సాయం కోసం విజ్ఞప్తి
- వారి చదువులకు సాయం చేసి ఆదుకున్న మంత్రి

9

పాఠశాల స్థలాలు కబ్జా చేస్తే

## గూండా యాక్ట్ కింద కేసులు

- కడప జిల్లాలో ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి
- కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలి
- కడప సహా రాయలసీమలో తాగునీటి కష్టాలు తీర్చేందుకు కృషిచేస్తాం
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్

10



పూర్వ విద్యార్థుల సహకారంతో..

## ఏయుకి పూర్వవైభవం!

- మాతృ సంస్థ రుణం తీర్చుకునేందుకు కదలిరండి
- ఏయు అల్యుమిని సమావేశంలో మంత్రి లోకేష్ పిలుపు

7

# భవిష్యత్‌పై కలలుగనండి





- ఉన్నతస్థానాల కోసం కష్టపడాలి
- నిరంతం నేర్చుకోవడమే విజయమార్గం
- విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి
- వ్యసనాలు, వక్రమార్గాలకు దూరంగా ఉండండి
- పేరెంట్స్-టీచర్స్ మీట్‌లో సీఎం చంద్రబాబు పిలుపు
- పిల్లల భవిష్యత్ పేరెంట్స్, టీచర్స్ చేతిలోనే..
- ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దే బాధ్యత మాది
- డ్రగ్స్ నియంత్రణకు ఈగల్ వ్యవస్థ ఏర్పాటు చేశాం
- బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను సందర్శించిన సీఎం
- విద్యార్థులతో కలిసి.. సహపంక్తి భోజనం

అమరావతి (చైతన్య రథం): పిల్లల భవిష్యత్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. నిరంతరం నేర్చుకోవడం ద్వారానే ఉన్నత శిఖరాలు అధిరోహించగలమని, విద్యార్థులు ఎప్పటికప్పుడు సాంకేతికతను అందిపుచ్చుకుని కొత్త విషయాలు నేర్చుకోవడంపై దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు. బాపట్ల మున్సిపల్ స్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూ... 'తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిపి సమావేశాలు నిర్వహించడం దేశంలోనే తొలిసారి. ఒకేరోజు రాష్ట్రంలోని 45 వేల పాఠశాలల్లో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నాము. ఈ సమావేశాల్లో దాదాపు కోటి 20 లక్షలమంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొనడం సంతోషకరం. తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రభుత్వం సమన్వయంతో విద్యా వ్యవస్థలో పెనుమార్పులకు నాంది పలకడం శుభపరిణామం. అందరం కలిసి పనిచేస్తే అద్భుత లక్ష్యాలు సాధించవచ్చు. ఇకపై ప్రతి ఏడాది డిసెంబర్ 7న ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తాము' అని చంద్రబాబు ప్రకటించారు. మనిషి పుట్టిన నాటినుండి చనిపోయే వరకు కొత్త విషయాలు తెలుసుకుంటూనే ఉండాలని, చిన్నప్పుడు విద్యను నేర్పించిన గురువులను ఎప్పుడూ మర్చిపోకూడదని పిల్లలకు సూచించారు. తాను ఇప్పటికీ చిన్నప్పుడు విద్య నేర్పించిన గురువులను గుర్తు చేసుకుంటూ ఉంటానని, విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులపైనే ఉందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విజన్ 2020 లక్ష్యంతో హైదరాబాదును అభివృద్ధి చేసి చూపించాను. ఇపుడు స్వర్ణాంధ్ర- 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నానని ప్రభుత్వ ఆశయాన్ని స్పష్టం చేశారు.

### విద్యార్థులు చదువుపైనే దృష్టి పెట్టాలి

'విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నతస్థాయికి చేరుకోవాలి. బాగా చదువుకుంటే సంపదను సృష్టించవచ్చు. టెక్నాలజీని ఉపయోగించుకుని రాష్ట్రంలో రాబోయే రోజుల్లో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు హెల్త్‌కార్డులు, ప్రోగ్రెస్‌కార్డులతోపాటు విద్యార్థుల అటెండెన్స్ సమాచారాన్నీ ఫోన్ల ద్వారా తల్లిదండ్రులకు తెలియజేస్తాము. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిరంతరం పిల్లలను గమనిస్తూ ఉండాలి. తల్లిదండ్రులు పిల్లల చదువును పర్యవేక్షించాలి.

మీ పనుల్లో మీరు ఉండి పిల్లల చదువును నిర్లక్ష్యం చేయొద్దు. పిల్లలు సెల్‌ఫోన్లకు బానిసలు కాకుండా జాగ్రత్తగా ఉండాలి. పిల్లలు స్మార్ట్ ఫోన్‌లకు బానిసలు కాకుండా తల్లి దండ్రులే చూసు కోవాలి. అలాగే సైబర్ నేరాలుపట్ల అప్రమత్తంగా ఉండాలి. తెలియని వ్యక్తులకు సెల్‌ఫోన్లలో సందేశాలు పంపడం, ఫోన్లలో అశ్లీల దృశ్యాలు చూడడం ద్వారా యువత జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సాంకేతికతను ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలి'అని ముఖ్యమంత్రిమార్గనిర్దేశం చేశారు.

### డ్రగ్స్ వ్యతిరేక పోరాటం పాఠశాల నుంచే ప్రారంభం కావాలి

గంజాయిని కొంతమంది ఇంట్లోనే సాగు చేస్తున్నారు. పెరట్లో కూరగాయ మొక్కల్లా పండిస్తున్నారు. రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా ఎదుర్కోవడానికి ఈగల్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. గంజాయి వినియోగాన్ని పూర్తిగా నియంత్రిస్తాం. మానవ సంబంధాలను నాశనం చేసే డ్రగ్స్ అనే మాట రాష్ట్రంలో వినబడకుండా చేస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



### దేశ గొప్ప సంపద కుటుంబ వ్యవస్థ

కుటుంబ వ్యవస్థ మనదేశానికి లభించిన అద్భుతమైన సంపద. జపాన్, అమెరికా లాంటి దేశాలలో ఇంటర్మీడియట్ అయిపోయిన తర్వాత పిల్లలు సంపాదించుకొనే చదువుకోవాలి. పిల్లలు బాగా చదువుకుని వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి చేరుకోవాలి. మాతృదేవోభవ,పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అని పెద్దలను మనం గౌరవిస్తాము. విద్యార్థులు క్రీడలపట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. క్రీడల్లో పాల్గొనడం ద్వారా మానసిక ధృఢత్వం, శారీరక ధృఢత్వం కలుగుతుంది. గతంలో 11 డీఎస్సీలు నిర్వహించి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు భర్తీ చేశాం. ఏటా డీఎస్సీ నిర్వహిస్తాం. వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తాము. బాపట్ల పురపాలక ఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి భవనాలను పూర్తిచేస్తాం. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ లైబ్రరీలు, డిజిటల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తాము. వచ్చే ఏడాది జూన్‌లో ప్రారంభమయ్యే విద్యా సంవత్సరానికే అన్ని పనులు పూర్తిచేస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు.

### విద్యార్థులతో ముఖ్యమంత్రి ముఖాముఖి

బాపట్ల మున్సిపల్ హైస్కూల్‌ను సీఎం చంద్రబాబు పరిశీలించారు. క్లాస్‌రూమ్‌లను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థులు కష్టపడి చదువుకోవాలని, చదువుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుందని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి భోజనం చేశారు.





## విద్యుత్ ఉత్పత్తే కాదు..

# ఆదా చేయడమూ ముఖ్యమే



విజయవాడ (చైతన్యరథం): తలసరి విద్యుత్ విని యోగం..ఆ రాష్ట్ర ప్రగతికి చిహ్నమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. దేశంలో ఇంధన శాఖకు చాలా ప్రాముఖ్యత ఉందని, వికసిత్ భారత్ దిశగా వేగంగా అడుగులు వేస్తున్నామని సీఎం అన్నారు. శనివారం కృష్ణాజిల్లా పోరంకిలోని మురళీ రిసార్ట్ కన్వెన్షన్‌లో కేంద్ర విద్యుత్ శాఖ, ఎనర్జీ ఎఫిషియన్సీ సర్వీసెస్ లిమి టెడ్(ఈఈఎస్ఎల్), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఏపీ-ఇంధన సామర్థ్య కార్యక్రమం-ఊర్జా వీర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్ర విద్యుత్, గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్.. ప్రజాప్రతినిధులు, ఉన్న తాధికారులతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడు తూ... సరికొత్త నైపుణ్యాలు నేర్చుకుంటేనే ప్రపంచంతో పోటీ పడగలమని, నైపుణ్యాలు నేర్చుకునేందుకు యువ త ముందుకు రావాలని సూచించారు. విద్యుత్ రంగం లో ఏం చేయాలనేదానిపై చర్చించేందుకు ఇక్కడికి వచ్చాం. కేంద్రప్రభుత్వంలో కీలకమైన శాఖలను మనో హర్‌లాల్ ఖట్టర్ నిర్వహిస్తున్నారని.. ఆయన నేతృత్వం లోని ఇంధనం, గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల శాఖలు వికసిత్ భారత్ - 2047 సాకారానికి చాలా కీలకమైనవని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

### ఇంధన రంగం అన్నింటికీ ఆధారం

లక్షమంది ఊర్జావీర్‌లను ప్రమోట్ చేయాలను కుంటే వారంలోనే 12 వేలమంది రిజిస్ట్రేషన్ చేసుకుని ఆన్‌లైన్‌లో శిక్షణ కూడా తీసుకున్నారు. రిజిస్టర్ అయి న ఊర్జావీర్‌లందరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా వినూత్న కార్యక్రమాల ద్వారా ఇంటివద్దే ఉండి డబ్బులు సంపా దించే మార్గం చూపిస్తానని చెప్పాను. అందులో ఇది మొదటి మెట్టు. రాబోయే రోజుల్లో ఫ్లెక్సిబుల్ వర్కింగ్ విధానం వస్తుంది. ప్రపంచానికి సేవలందించే అవకా శం భారతదేశానికి ఉంది. అందులో మొదటి స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంటుంది.ఇందులో భాగంగా వర్క్ ఫ్రమ్ హోం, వర్క్ స్టేషన్ల క్రియేషన్.. ఇలా పలు కొత్త విధా నాలను తెస్తాం. స్కిల్ అప్‌గ్రెడేషన్, కొత్త టెక్నాలజీలతో ఉత్పాదకత పెరుగుతుంది.దీనివల్ల ఆదాయాలు పెరు గుతాయి.అంగన్వాడీలకు అందజేసిన ఇండక్షన్ స్టవ్‌లు సురక్షితమైనవి. తేలిగ్గా శుభ్రం చేసుకోవచ్చు. 26 జిల్లా లో 55 వేల 607 అంగన్వాడీలకు ఇండక్షన్ స్టవ్‌లు ఇస్తున్నాం. రెండు నెలల్లో అన్ని అంగన్వాడీలకు వీటిని అందించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుంది. వీటివల్ల 20శాతం నుంచి 30 శాతం వరకు విద్యుత్ ఆదా అవు తుంది. విద్యుత్‌ను ఆదాచేసే ఇండక్షన్ కుక్ సెట్‌లను ఇవ్వడం వల్ల అంగన్వాడీ కేంద్రాల్లో చాలా సులభంగా తక్కువ సమయంలో వంటచేసే అవకాశముంటుంది. ఒకే రోజు రెండు అతి ముఖ్యమైన కార్యక్రమాలు నిర్వ హించాం. మొదటగా..ప్రజలు, విద్యార్థులు, తల్లిదండ్రు లు, ఉపాధ్యాయులు.. ఇలా అందరితో కలిపి 43 వేల పాఠశాలల్లో ఒకేరోజు ఒకేసమయంలో ఉపాధ్యాయులు - తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించాం. ఈ విధ మైన సమావేశాల నిర్వహణ ప్రపంచంలోనే మొదటి సారి.దాంతోపాటు మరోముఖ్యమైన కార్యక్రమం ఊర్జా వీర్‌ను కూడా నిర్వహించటం విశేషం.ఏ రాష్ట్రంలోనైనా తలసరి విద్యుత్ వినియోగం అనేది ఆ రాష్ట్ర ప్రగతికి చిహ్నం. కరెంట్ వినియోగంతో తలసరి ఆదాయం అనేది అనుసంధానమై ఉంటుంది. అందుకే ఇంధన రంగానికి చాలా ప్రాధాన్యం ఉంది. పవర్ లేకుంటే ఏదీ జరగని పరిస్థితి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

- ఊర్జావీర్.. ఇంటి నుంచే ఆదాయానికి మార్గం
- తలసరి విద్యుత్ వినియోగం.. ఆ రాష్ట్ర ప్రగతికి చిహ్నం
- ఇంధన పొదుపుతో జీవన ప్రమాణాలు మెరుగు
- గత ఐదేళ్లలో విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టారు
- సమూల ప్రక్షాళనకు చర్యలు
- ఇంధన రంగం సమర్థతను పెంచి ఛార్జీల భారం లేకుండా చేస్తాం
- గ్రీన్ ఎనర్జీ, సౌర, పవన విద్యుత్‌ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం
- ఎనర్జీ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తాం.
- వచ్చే ఐదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు
- ఏడు లక్షల 50 వేల మందికి ఉద్యోగాలు
- 2047 నాటికి ప్రజల ఆదాయం 15 రెట్లు పెరిగేలా చూస్తాం
- ఏపీ-ఇంధన సామర్థ్య కార్యక్రమం-ఊర్జా వీర్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి చంద్రబాబు

### తొలిసారి విద్యుత్ సంస్కరణలు

1998లో విద్యుత్ రంగ సంస్కరణలు తీసుకొచ్చి.. దేశంలో ఎవరూ చేయని సాహసం చేశాను. దేశంలో మొదటిసారిగా విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చిన పార్టీ తెలుగుదేశం పార్టీ. ఆ రోజు రైతులు, పారిశ్రామిక వేత్త లు, ఇళ్ల యజమానులు అనేక ఇబ్బందులు పడేవారు. సంస్కరణల ఫలితంగా 2004 నాటికి మనం మిగులు విద్యుత్ దశకు చేరుకున్నాం. మేం తీసుకున్న చర్యల వల్ల రాష్ట్ర విద్యుత్‌శాఖకు అనేక అవార్డులు కూడా వచ్చాయి. భవిష్యత్తులో ఏపీని నెం.1గా చేసే బాధ్యత ఎన్‌డీఏ ప్రభుత్వం తీసుకుంటుంది. 2016లో వరల్డ్ బ్యాంకు ఏపీకి మొదటి స్థానం ఇచ్చింది. ఆనాడు ఏపీ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్‌కు వివిధ అవార్డులు వచ్చాయి. ఉజాలా పథకం ద్వారా 2.20కోట్ల ఎల్ఈడీ బల్బులను పంపిణీ చేశాం. మూడు లక్షల 23వేల ఇంధన పొదుపు ఫ్యాన్లు ఇచ్చాం. లక్షా 45వేల ట్యూబ్ లైట్లు ఇచ్చాం. 26 లక్షల 59 వేల ఇంధన సామర్థ్య వీధిలైట్లతో ఎక్కడికక్కడ సెన్సార్లు పెట్టి అన్ని గ్రామా ల్లోనూ ఆ రోజు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం వెలుగు లు నింపింది. 68వేల 171నాన్ ఐఎస్ఐ పంపుసెట్లను ఎనర్జీ ఎఫిషియన్సీ పంపుసెట్లుగా మార్పు చేశాం. ఒక యూనిట్ కరెంటును ఆదాచేస్తే రెండు యూనిట్ల కరెం ట్‌ను ఉత్పత్తి చేసినట్లే. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి.సమర్థవంతంగా విద్యుత్‌ను ఉపయో గించుకుంటే వాతావరణాన్ని కాలుష్యం బారిన పడ కుండా చూడొచ్చునని సీఎం చంద్రబాబు వివరించారు.

### వినూత్న విధానాలతో పెద్దఎత్తున విద్యుత్ ఆదా

పీఎంఏవై కింద ఇళ్లు కట్టుకున్న లబ్ధిదారులకు విద్యుత్‌ను ఆదాచేసే బల్బులు వంటివి ఉచితంగా ఇచ్చాం. ఇలాంటివాటివల్ల పెద్దఎత్తున కరెంటు ఆదా అవుతుంది. ఎనర్జీ సేవింగ్ స్టవ్‌పై ప్రజలు పెట్టిన పెట్టుబడి ఏడాదిలోనే తిరిగివస్తుంది. ఫ్యానుకు అయితే రెండేళ్ల మూడు నెలలు పడుతుంది. ఎల్ఈడీ బల్బు అయితే రెండు నెలల్లోనే పెట్టుబడి తిరిగివస్తుంది. ట్యూబ్‌లైట్‌కు నాలుగు నెలలు, ఏసీ అయితే నాలుగేళ్లలో తిరిగి వస్తుంది. ఇలా వివిధ ఇంధన సామర్థ్య ఉపకరణాలు ఉపయోగిస్తే ప్రతి ఇంట్లోనూ దాదాపు 20 శాతం కరెంటు ఆదా అవుతుంది. వినూత్న విధానంతో పీఎం సూర్యఘర్ కార్యక్రమం ద్వారా ఇంటిపైనే సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసుకుని విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చు. ఇలాంటి వాటివల్ల విద్యుత్ ఛార్జీల భారం తప్పుతుంది. పీఎం కుసుమ్ పథకం ద్వారా రాయితీతో సోలార్ పంపుసెట్లు ఏర్పాటు చేసుకోవటం వల్ల కూడా ఇదేవిధమైన ప్రయోజనం ఉంటుంది. అదనపు కరెంట్‌ను ఎలక్ట్రిసిటీ బోర్డుకిస్తే డబ్బులు కూడా వస్తాయి. రాబోయే రోజుల్లో ప్రతిఒక్కరూ ఇళ్లవద్ద, పొలాల్లో కరెంట్‌ను ఉత్పత్తిచేసే పరిస్థితి రావాలి. విద్యుత్ ఉత్పత్తి, సరఫరా సంస్థలు గ్రిడ్‌ను మేనేజ్ చేసే పరిస్థితి ఉండాలి. ప్రజలకు ఖర్చు తగ్గాలి.. ఆదాయం పెరగాలి.. మెరుగైన జీవన ప్రమాణాలు రావాలనే ఉద్దేశంతో అనేక కార్యక్రమాలకు నాంది పలుకుతున్నామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

### కృత్రిమ మేధ (ఏఐ)తో అద్భుత ఫలితాలు

సెల్‌ఫోన్ ఉంటే చాలు.. ఎవరూ ఎక్కడికీ వెళ్లాల్సిన అవసరం లేకుండా పనులు చేసుకోవచ్చు. ఒక మెసేజ్ వాట్సాప్‌లో పెడితే చాలు.. ఆ పని పూర్తయ్యే విధానం త్వరలోనే తెస్తున్నాం. అంతేకాకుండా ఆ పనిచేయకపోతే సంబంధిత వ్యక్తులపై చర్యలు కూడా తీసుకుంటాం. ఇందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను కూడా ఉపయోగిస్తాం. గత ప్రభుత్వం చేసిన తప్పుడు పనులను చక్కదిద్దేందుకు ఈ రోజు రెవెన్యూ సదస్సులు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సదస్సుల్లో ఒక రోజులోనే 12వేల పిటిషన్లు వచ్చాయి. గడచిన ఐదేళ్లలో విద్యుత్ రంగం మొత్తం దెబ్బతింది. ఎక్కడెక్కడో అప్పులు చేశారు. అధిక ధరకు కరెంటును కొని విద్యుత్ శాఖను సంక్షోభంలోకి నెట్టేశారు. కరెంటు ఛార్జీలు పెంచి రూ. 33 వేల కోట్ల అదనపు భారం వేశారు. విద్యుత్ రంగానికి లక్షా 29 వేల 503 కోట్ల రూపాయల మేర నష్టం వచ్చింది. కరెంటు ఛార్జీలు పెంచకుండా ఈ విభాగం సమర్థతను పెంచి ప్రజలకు న్యాయంచేసే బాధ్యత తీసుకుంటాం. గ్రీన్ ఎనర్జీని, సోలార్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం. పవన విద్యుత్‌తోపాటు పంప్డ్ ఎనర్జీకి ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎల్ఈడీ బల్బుల నిర్వహణకు ఇటీవల రూ. 150 కోట్లు మంజూరు చేశామని సీఎం చంద్రబాబు వివరించారు.

### గ్రీన్ హైడ్రోజన్‌పై ప్రత్యేక దృష్టి

రాష్ట్రంలో ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. ఇటీవలే గ్రీన్ ఎనర్జీ పాలసీని ప్రకటించాం. 78.5 గిగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు, 35 గిగావాట్ల పవన్ విద్యుత్ దిశగా వెళుతున్నాం. 22 గిగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ఎనర్జీపైనా దృష్టిసారిస్తున్నాం. బయో సీబీజీని రోజుకు పదివేల టన్నులు ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. ఎక్కడికక్కడ ఛార్జింగ్ స్టేషన్లు పెట్టి.. కనీసం 5 వేలు ఏర్పాటు చేసి.. అవసరమైతే ప్రతి 30 కి.మీ.లకు ఒక ఛార్జింగ్ స్టేషన్ పెట్టి ఎక్కడా ఇబ్బంది లేకుండా చూడాలనేది లక్ష్యం. అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చాలనేది కూడా లక్ష్యం. రాష్ట్రంలో ఎనర్జీ యూనివర్సిటీ కూడా ఏర్పాటు చేస్తాం. అన్నింటికంటే అత్యంత కీలకమైన శాఖ విద్యుత్ శాఖ అని.. ఈ డిపార్ట్‌మెంట్ సమర్థవంతంగా పనిచేయకుంటే

- (మిగతా వివరాలు 4లో)





# విద్యుత్ ఉత్పత్తే కాదు..
# ఆదా చేయడమూ ముఖ్యమే







(3వ పేజీ తరువాయి)

ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతుంది. ఈ నేపథ్యంలో విద్యుత్ రంగాన్ని సమూలంగా ప్రక్షాళన చేస్తాం. కొత్త విధానంతో రాబోయే ఐదేళ్లలో పది లక్షల కోట్ల మేర పెట్టుబడులు వస్తాయి. 7 లక్షల 50వేల మందికి ఉద్యో గాలు వచ్చే అవకాశముంది.ఇప్పటికే ఎన్‌టీపీసీ, జెన్‌కో రెండూ కలిసి దాదాపు రెండులక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ముందు కొచ్చాయి. దీనివల్ల లక్షా 22 వేల 500 మందికి ఉద్యోగాలు వస్తాయి. గ్రీన్ కో, రిలయెన్స్ వంటి కంపెనీలు కూడా ముందుకొచ్చా యి. దేశ ప్రధానమంత్రి వికసిత్ భారత్ కోసం స్పష్ట మైన ప్రణాళిక పెట్టుకున్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభు త్వం స్వర్ణాంధ్ర విజన్‌ను నిర్దేశించుకుంది. 2047 నాటికి ఆదాయం 15రెట్లు పెరిగేలా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం.. అది జరగాలంటే ప్రజల్లో చైతన్యం రావాలి. రాష్ట్రంపై ప్రత్యేక దృష్టిపెట్టాలని కేంద్రమంత్రి ని కోరుకుంటున్నట్లు చెబుతూ ముఖ్యమంత్రి చంద్ర బాబు తన ప్రసంగాన్ని ముగించారు.

## కొత్త ఆర్థిక అవకాశాలకు మార్గం: కేంద్ర మంత్రి ఖట్టర్

రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసే ఇంతమంచి కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందంగా ఉందని కేంద్ర మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ అన్నారు. అభివృద్ధి ప్రదాత, నవ ఆవిష్కరణల సారథి, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తనకు పలికిన స్వాగతా నికి ధన్యవాదాలు తెలియజేస్తున్నానన్నారు. నేడు మనం ఓ కొత్త శకం కూడలిలో ఉన్నామని.. సుస్థిరత, ఇంధన సామర్థ్యం, ఆర్థిక సాధికారత అనేవి ఇకపై కేవలం ఆకాంక్షలు కావని.. గొప్ప వాస్తవాలని పేర్కొన్నారు. ఇక్కడ ప్రారంభించిన మూడు కార్యక్రమాలు ప్రతి పౌరుణ్ని ఉజ్వల,హరితశోభ, సుసంపన్నమైన భవిష్యత్తు దిశగా నడిపిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదని పేర్కొన్నారు. ఊర్జావీర్ కార్యక్రమం ప్రజల కోసం నడిచే ఒక విప్లవమని.. ఇది మెరుగైన ఉపకరణాలను అప్‌గ్రేడ్ చేయడం మాత్రమే కాదు.. ఈ పౌరవ కొత్త ఆర్థిక అవకాశాలను తెరుస్తుందని, శక్తి వినియోగాన్ని తగ్గించడానికి, విద్యుత్ బిల్లుల భారం తగ్గించడానికి దోహదం చేస్తుందన్నారు.

కార్యక్రమంలో కేంద్రభారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, మంత్రులు కొలు సు పార్థసారథి, పి.నారాయణ, కొల్లు రవీంద్ర, శాసన మండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ పి.అనూరాధ, అసెంబ్లీ విప్ యార్లగడ్డ వెంకటరావు, ఆర్‌టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, శాసనసభ్యులు బోడే ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణప్రసాద్ తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఇదేవిధంగా ఇంధన శాఖ కార్యదర్శి విజయానంద్, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ తదితరులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఎనర్జీ ఎఫీషియన్సీ సర్వీ సెస్ లిమిటెడ్ (ఈఈఎస్ఎల్) సీఈవో విశాల్ కపూర్ పాల్గొన్నారు.

### ఆకట్టుకున్న ప్రదర్శన

తొలుత విద్యుత్‌ను ఆదాచేసే ఉపకరణాలను ప్రద ర్శించి అధికారులు వివరించారు. ఇంధన సామర్థ్య పెంపు విధానాల ఫలితాలను వివరించారు. అనంతరం జ్యోతిప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి మనిషినీ ఇంధన సామర్థ్య ఛాంపియన్‌గా తీర్చిదిద్దే కార్యాచరణను ప్రతిబింబించే కార్యక్రమాల ఏవీని ప్రదర్శించారు. కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించి.. ఆర్థిక చేయూతనందించి, పర్యావరణ సుస్థిరతకు దోహదం చేసే ఇంధన పొదుపు ఉపకరణాలు, నవ ఆవిష్కరణల సమాహారాన్ని అతిథుల ముందు ఆవిష్కరించారు. పర్యావరణానికి తూట్లు పొడుస్తున్న కర్బన ఉద్గారాలను భారీగా తగ్గించే భారత ప్రభుత్వ లక్ష్యాలను వివరించారు. అనంతరం ఊర్జావీర్ టూల్ కిట్‌లను ఆవిష్కరించారు. ఊర్జావీర్ సర్టిఫికెట్లు ప్రదానంచేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు విద్యుత్‌ను ఆదాచేసే ఇండక్షన్ కుక్ సెట్లను అందజేశారు. కేంద్ర గృహనిర్మాణం, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మధ్య ప్రధానమంత్రి ఆవాస్‌యోజన 2.0 స్కీమ్‌పై కుదిరిన ఎంవోయూ పత్రాలను ఇరు పక్షాల అధికారులు అందుకున్నారు. ఇంధనాన్ని ఆదాచేసే పరికరాలను అర్హులైన లబ్ధిదారులకు అందజేశారు.













## మెగా డీఎస్సీ ద్వారా..

# ఆరునెలల్లో టీచర్ పోస్టుల భర్తీ!

- ఈ సందడి చూస్తే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్లుగా ఉంది
- సీఎం చంద్రబాబు ఆలోచనలతో ఏపీ మోడల్ విద్యావ్యవస్థ
- రాజకీయాలకు అతీతంగా విద్యావ్యవస్థను తీర్చిదిద్దుతాం
- విద్యార్థులకు చదువుతోపాటు నైతిక విలువలపై పాఠాలు
- మెగా పేరెంట్స్ - టీచర్స్ సమావేశంలో మంత్రి లోకేష్



బాపట్ల (చైతన్యరథం): ఆరునెలల్లో ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రక్రియ పూర్తిచేస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 16,347పోస్టులతో మెగా డీఎస్సీ ప్రకటించాం, దీనిని పారదర్శకంగా నిర్వహించబోతున్నామని పేర్కొన్నారు. మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్‌లో భాగంగా బాపట్ల మున్సిపల్ హైస్కూలులో శనివారం జరిగిన కార్యక్రమానికి మంత్రి లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్ చూస్తుంటే సంక్రాంతి పండుగ ముందే వచ్చినట్టుగా ఉందన్నారు. మిమ్మల్ని చూసిన తరువాత నాకు నా స్కూల్ డేస్ గుర్తు వచ్చాయి. చిన్నప్పుడు మా స్కూల్‌లో పేరెంట్స్ - టీచర్స్ మీటింగ్ జరిగితే మా అమ్మ వచ్చేవారు. మా నాన్న అప్పటికే రాష్ట్రానికి టీచర్ (ముఖ్యమంత్రి) కాబట్టి నా స్కూల్‌కి రావడానికి ఆయనకి టైం ఉండేది కాదు. పిల్లల్లో నాకు దేవుడు కనిపిస్తాడు. పిల్లలంతా నా కొడుకు దేవాన్ష్‌లాగే అనిపిస్తారు. మా వాడు ఉండేది హైదరాబాద్..నేనుండేది అమరావతి. వాడితో ఆడుకోవడం కూడా కుదరడం లేదు. ఎంత ఒత్తిడిలో ఉన్నా... ఎన్ని పనులు ఉన్నా.. పిల్లలు కనిపిస్తే నేను ఆగిపోతాను.సరదాగా కాసేపువాళ్లతో ఆడుకుంటాను. పిల్లల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే విద్యాశాఖ మంత్రిని కావడం నా అదృష్టం. ఏ వృత్తి చేపట్టిన వారైనా వారిని తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే. ఉపాధ్యాయులంటే నాకు ఎంతో గౌరవం. జాతిపిత మహాత్మాగాంధీ చెప్పినట్లు విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమవుతుందని మా ప్రభుత్వం బలంగా నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు విజనరీ ఆలోచనలతో మన విద్యా వ్యవస్థ దేశానికే ఆదర్శంగా ఉండేలా ఆంధ్రమోడల్ తీసుకొస్తు న్నామని మంత్రి లోకేష్ అన్నారు.

### మెగా పీటీఎం ద్వారా బలమైన బంధం

మెగా పీటీఎం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, టీచర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు మధ్య బంధం బలపడుతుంది. ఒక వ్యవస్థ బాగుపడాలంటే... అందులో అందరూ భాగస్వామ్యం అవ్వాలి. విద్యా వ్యవస్థ ఆదర్శంగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం తప్పనిసరి అని సీఎం చంద్రబాబు చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాలు, సూచనలతో బడి భవిష్యత్తు కోసం చదివే పిల్లలు-వారి తల్లిదండ్రులు,చదువు చెప్పే ఉపాధ్యాయులు -మార్గనిర్దేశం చూపే హెడ్మాస్టర్లు, పాఠశాల యాజమా న్య కమిటీలు, దాతలు, పూర్వ విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. ఇదే లక్ష్యంతో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం రాష్ట్రమంతా ఒకేరోజున పండగ వాతావరణంలో నిర్వ హించుకుంటు న్నామని మంత్రి లోకేష్ వివరించారు.

### మన పేరెంట్ - టీచర్ మీటింగ్ ఒక చరిత్ర

పేరెంట్-టీచర్ మీటింగులు అన్ని చోట్లా జరుగుతాయి. కానీ మన పేరెంట్-టీచర్ మీటింగ్ ఒక రికార్డు. రాష్ట్రమంతా ఒకేసారి వేలాది స్కూళ్లలో, లక్షలాది విద్యార్థులు-టీచర్లు-తల్లిదండ్రులు సమావేశం కావడం ఒక చరిత్ర. రాష్ట్ర వ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలలో ఒకేసారి నిర్వహిస్తు న్నాం. ఇందులో 35 లక్షల మంది విద్యార్థులు, 71 లక్షల తల్లిదండ్రులు, 1,88,266 మంది ఉపాధ్యా యులు, 50వేలకు పైగా ప్రజాప్రతినిధులు పాల్గొంటు న్నారు. ఈ సమావేశాలతో బడితో తల్లితండ్రులకు ఆత్మీయ బంధం ఏర్పడుతుంది. విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. ఈ సమావేశం ద్వారా పాఠశాలల సమస్యలు తెలుస్తాయి. పిల్లలు ఎలా చదువుతున్నారో తల్లిదండ్రులకు తెలుస్తుంది. విద్యార్థులకు హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డులు అందిస్తున్నాం. హెల్త్ డిపార్ట్మెంట్ సహకారంతో కొన్ని టెస్టులు చేసి ఆ రిపోర్ట్ కూడా పొందుపరుస్తున్నాం. దీని వల్ల విద్యార్థుల ఆరోగ్యం ఎలా ఉందో తల్లిదండ్రులు, టీచర్లకు తెలు స్తుంది. పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవడానికి దీనిద్వారా ఆస్కారమేర్పడుతుంది. విద్యా వ్యవస్థను గాడిలో పెట్టే బాధ్యతను ముఖ్యమంత్రి చంద్రబాబు నాపై పెట్టారు. విద్యాశాఖ అంటే ఎన్నో సవాళ్లతో కూడి నది. అయినా ఛాలెంజ్‌గా తీసుకుని నిర్వహిస్తున్నాను. విద్యా వ్యవస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### మా ప్రభుత్వానికి రంగుల పిచ్చి లేదు

చంద్రబాబు నేతృత్వంలోని మా ప్రభుత్వానికి రంగులు - ఫొటోల పిచ్చి లేదు. నేను మంత్రి అయిన వెంటనే ఫొటోలు, రంగులు తీసేయమని ఆదేశాలు జారీ చేసాను. స్కూల్స్‌లో ఒక్క జాబ్ మేళాలు తప్ప ఇతర ఏ కార్యక్రమాలు నిర్వహించకూడదని నిర్ణయం తీసుకున్నాను. రాజకీయ కార్యక్రమాలకు పిల్లల్ని తీసు కొని వెళ్ళకూడదు అని గట్టిగా చెప్పాను. విద్యార్థులకు స్ఫూర్తి కలిగించేలా మన చరిత్రను, సంస్కృతిని గుర్తు చేసేలా విద్యారంగంలో విశేష సేవలందించిన వ్యక్తుల పేర్లను ప్రభుత్వ పథకాలకు పెట్టి వాటిని సమర్థవం తంగా ముందుకు తీసుకెళుతున్నాం. 1 నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు రూ.944కోట్లతో ఉచితంగా "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్స్" పంపిణీ చేశాం. "డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం"కింద లక్షలాదిమంది విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన, ఆయా ప్రాంతాల ఆహార అలవాట్లను గౌరవిస్తూ పౌష్టికాహారం అందిస్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### బోధనేతర పనిభారాన్ని తొలగించాం

ఉపాధ్యాయులు చదువు మాత్రమే చెప్పాలి. మరుగు దొడ్లు, భోజనం ఫోటోలు తీయడంవారి బాధ్యత కాదు. దీనిపై ఇప్పటికే ఆదేశాలు ఇచ్చాం. రాష్ట్రంలో టీచర్లు చదువు మాత్రమే చెప్పాలి ఇతర పనులు, పనికిమాలిన యాప్స్ తొలగించాలని నిర్ణయం తీసుకున్నాం. ఆంధ్రా మోడల్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ రూపొందిస్తున్నాం. పిల్లలను పిడుగులుగా తయారు చేసే బాధ్యత నాది. కేజీ టూ పీజీ కరిక్యులం మారుస్తున్నాం. చదువుతో పాటు నైతిక విలువలు చాలా ముఖ్యం. మహిళల్ని గౌరవించడం చిన్న వయస్సు నుండే నేర్పించాలి. ముందు సమాజంలో మార్పు రావాలి. కొందరు చేతికి గాజులు వేసుకున్నావా అని మాట్లాడతారు. అమ్మాయిలా ఏడవకు అని అంటారు. ఈ మాటలు విన్న ప్రతి సారి నాకు బాధ వేస్తుంది. ఇవన్నీ పోవాలి. ఆడ, మగ సమానం అనే భావన కలిగేలా ప్రత్యేక పాఠ్యాంశాలు తీసుకొస్తాం. పిల్లల్లో నైతిక విలువలు పెంచడం కోసం నైతిక విలువల సలహాదారునిగా చాగంటి కోటేశ్వర రావుని నియమించాం.వారి మార్గదర్శకత్వంలో ప్రత్యేక పాఠాలు రూపొందిస్తాం. లైఫ్ స్కిల్స్, సివిక్ అవేర్నెస్, ఆటలు, పాటలు నేర్పించాలని నిర్ణయం తీసుకున్నామ ని మంత్రి లోకేష్ చెప్పారు.

### మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

విద్యార్థులు చదువుతో పాటు అన్ని విషయాల్లో నంబర్ 1గా ఉండాలనేది మన లక్ష్యం. విద్యార్థుల సామర్థ్యాలను తెలుసుకోవడానికి డిజిటల్ ల్యాబ్స్ ఏర్పాటు చెయ్యబోతున్నాం. స్టూడెంట్స్ లెర్నింగ్ అవుట్ కమ్స్‌పై దృష్టిపెట్టాం. అన్ని స్కూల్స్‌లో టేబుల్స్, లీక్ ప్రూఫ్ క్లాస్ రూమ్స్, తాగునీరు, మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నాం. గత ప్రభుత్వంలా అర్ధరాత్రి ఆత్మల తో మాట్లాడి నిర్ణయాలు తీసుకోము. విద్యాశాఖలో ఏ నిర్ణయం తీసుకున్నా. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సంఘాలతో చర్చించి మాత్రమే తీసు కుంటున్నాం. డ్రగ్స్, గంజాయికి బానిసలు కావడం వల్ల ఒక తరం మొత్తం నాశనం అయ్యే ప్రమాదం ఉంది. అందుకే డ్రగ్స్‌పై యుద్ధం చేస్తున్నాం. ఇందు కోసం క్యాబినెట్ సబ్‌కమిటీ, టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేశాం. ప్రైవేట్ స్కూల్స్ టీచర్ల కంటే ప్రభుత్వ పాఠశా లల టీచర్లు బాగా పాఠాలు చెబుతారు. ప్రభుత్వ పాఠ శాలలకు పూర్వ వైభవం తీసుకురావడం నా బాధ్యత. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు రాబోయే నాలుగేళ్లలో అన్ని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తాం, ప్రభుత్వ పాఠశాలలను 4స్టార్ రేటింగ్‌కు తీసుకురా వాలన్న సీఎం ఆదేశాలను పాటిస్తాం. మిషన్ మోడ్‌లో కార్యక్రమం చేపడుతున్నాం. ఇందుకు ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సహకారం అవసరం. విద్యార్థులు, తల్లి తండ్రులు, టీచర్లే నా బ్రాండ్ అంబాసిడర్లు. దాతలు, పూర్వవిద్యార్థులు, స్వచ్ఛందసంస్థలు, తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు అంతా కలిసి పాఠ శాలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు సహకరించాల్సిం దిగా మంత్రి నారా లోకేష్ కోరారు.





చైతన్యరథం

# పాఠశాలల సమావేశాలు ఫలవంతం



దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా 45 వేలకు పైగా పాఠశాలల్లో శనివారం మెగా పేరెంట్-టీచర్ సమావేశాలు జరిగాయి. రేపటి తరం భవిష్యత్ గురించి ఆలోచించే విజనరీ నేత, సీఎం చంద్రబాబు, ఆయన ఆలోచనలను ఇట్టే అందిపుచ్చుకుని వాటి అమలుకు శరవేగంతో నిర్ణయాలు తీసుకుంటున్న విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ సూచనల మేరకు శనివారం పండుగ వాతావరణంలో ఈ సమావేశాలు ఫలవంతంగా జరిగాయి. బాపట్ల మున్సిపల్ హై స్కూల్‌లో జరిగిన సమావేశానికి సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ హాజరయ్యారు. పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో కలిసిపోయి కింద కూర్చుని చంద్రబాబు, లోకేష్ భోజనం చేశారు. విద్యార్థులతో మమేకమై నేల మీద కూర్చుని మధ్యాహ్న భోజనం పథకం ఆహారాన్ని రుచి చూసిన చంద్రబాబు, లోకేష్‌లపై ప్రశంసలు కురుస్తున్నాయి. అంతే కాకుండా భోజనం తిన్న తరువాత తన కంచంతో పాటు, తన తండ్రి కంచం కూడా స్వయంగా తీసి ఆయనపై గౌరవం చాటుకున్న మంత్రి లోకేష్ తీరుపై ప్రత్యేకంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.















# పూర్వ విద్యార్థుల సహకారంతో..

# ఏయుకి పూర్వ వైభవం!

- మాతృ సంస్థ రుణం తీర్చుకునేందుకు కదలిరండి
- అకడమిక్ - పరిశ్రమ అవసరాల అంతరాన్ని తొలగించాలి
- స్కిల్ సెన్సస్‌తో నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలకు కృషి
- ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా పాఠ్యాంశాల రూపకల్పన
- ఆంధ్రా యూనివర్సిటీ పూర్వవైభవానికి సహకరించండి
- ఏయు అల్యుమిని సమావేశంలో మంత్రి లోకేష్ పిలుపు



విశాఖపట్నం (చైతన్యరథం): రాబోయే రోజుల్లో ఆంధ్రా యూనివర్సిటీ గత వైభవాన్ని పునరుద్ధరించి, భారతదేశంలో టాప్ - 3, ప్రపంచ ర్యాంకింగ్స్‌లో టాప్ 100లో ఒకటిగా నిలిపేందుకు తాము కృషి చేస్తున్నట్లు రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఉద్ఘాటించారు. ఆంధ్రా యూనివర్సిటీ యాన్యువల్ అల్యూమిని (పూర్వ విద్యార్థులు) సమావేశాన్ని శనివారం ఏయు కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి లోకేష్ గౌరవ అతిథిగా హాజరుకాగా, ఎల్ అండ్ టీ చైర్మన్ ఎస్ఎన్ సుబ్రహ్మణ్యన్, జీఎంఆర్ గ్రూప్ సంస్థల అధినేత గ్రంధి మల్లిఖార్జునరావు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు పద్మశ్రీ డాక్టర్ ఎస్‌వి ఆదినారాయణరావు తరపున ఆయన సతీమణి శశిప్రభ హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ... ఆంధ్ర యూనివర్సిటీని అంతర్జాతీయ స్థాయిలో మేటిగా నిలపాలన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయమన్నారు. ఆంధ్రా యూనివర్సిటీ అంతర్జాతీయస్థాయి విద్యా సంస్థగా ఆవిర్భవించాలని తానేమీ ఆషామాషీగా అనటం లేదని, ప్రభుత్వం, విశ్వవిద్యాలయ అధ్యాపకులు, విద్యావేత్తలు, ప్రత్యేకించి పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తల సమష్టి కృషితో భవిష్యత్తులో ఏయు ప్రపంచస్థాయి విద్యాసంస్థగా ఆవిర్భవించడం సాధ్యమేనన్నారు. నేడు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విభిన్న రంగాల్లో ఏయు పూర్వ విద్యార్థులు సాధించిన విజయాలు ఆంధ్ర విశ్వవిద్యాలయం వేసిన బలమైన పునాదికి నిదర్శనమన్నారు. ఇప్పుడు మీరంతా మాతృ సంస్థ రుణం తీర్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు.

## ఏయు నుంచి ఎందరో ప్రముఖులు

ప్రస్తుత విద్యార్థుల ఉన్నతికి పూర్వ విద్యార్థుల మార్గదర్శకత్వం ఎంతో ఉపయోగపడుతుంది. ప్రముఖ గణిత శాస్త్రవేత్త సీఆర్ రావు, యుజిసి మాజీ వైస్ చైర్మన్ బీఆర్ రావు, భారత మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, జీఎంఆర్ గ్రూపు సంస్థల అధినేత గ్రంథి మల్లిఖార్జునరావు, ప్రముఖ పారిశ్రామికవేత్తలు నీలి బెండపూడి, బీవీఆర్ మోహన్ రెడ్డి, రిజర్వ్ బ్యాంక్ మాజీ గవర్నర్ దువ్వూరి సుబ్బారావు, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జాస్తి చలమేశ్వర్, బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ చైర్మన్ పూర్ణ సగ్గుర్తి వంటి ప్రముఖులు సాధించిన విజయాలు ఆంధ్ర విశ్వవిద్యాలయ వారసత్వానికి నిదర్శనం. ఖండాంతర ఖ్యాతి సాధించిన ఏయు అల్యూమిని ప్రముఖులను నేను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దాదాపు ఒక శతాబ్ద కాలంగా విజ్ఞాన దీవిగా, అధునాతన ఆవిష్కరణల నిలయంగా, అసంఖ్యాకమైన మేధావుల కలల వారధిగా ఏయు కొలువై ఉంది. 1926లో 434 ఎకరాల సువిశాలమైన క్యాంపస్‌లో స్థాపించాక నైపుణ్యతతో కూడిన విద్యాలయంగా వెలుగు వెలిగింది. ఇప్పటివరకు దాదాపు 3 లక్షల మందికి అత్యుత్తమ ధీమంతమైన సమాజాన్ని తయారుచేయడంలో కీలకపాత్ర వహిస్తూ సరస్వతీ నిలయంగా వెలుగొందుతోందని మంత్రి లోకేష్ అన్నారు.

## మెరుగైన ఎకో సిస్టమ్ కోసం ప్రత్యేక వేదిక

అల్యూమిని ప్రముఖుల వృత్తిపరమైన, వ్యక్తిగత అనుభవాలు, మార్గదర్శకత్వం, ప్రగతిశీల ఆలోచనలు ప్రస్తుత విద్యార్థులు, యువత కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ఉపయోగపడతాయి. మీరంతా సలహాదారులుగా మారి ప్రస్తుత విద్యార్థుల కలల సాకారానికి ఆలంబనగా నిలవాలి. ఉన్నతవిద్యలో మెరుగైన ఎకో సిస్టమ్ నిర్మించడానికి పూర్వవిద్యార్థుల భాగస్వామ్యంతో ప్రత్యేక వేదిక ఏర్పాటుచేస్తాం. నేడు అంతర్జాతీయంగా ట్రెండింగ్‌లో ఉన్న కృత్రిమ మేధ (ఏఐ)ని అందిపుచ్చుకోవడంలో ఇండస్ట్రీ కనెక్ట్ కీలక పాత్ర వహిస్తుంది. వివిధ కీలక స్థానాల్లో ఉన్న పూర్వ విద్యార్థులు అకడమిక్, పరిశ్రమ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు కృషిచేయాలి. విద్యార్థులకు ఇంటర్న్‌షిప్‌లు, లైవ్ ప్రాజెక్టులు, వాస్తవ ప్రపంచ అవసరాలను గుర్తించడానికి మీ నెట్‌వర్క్ మార్గం సుగమం చేస్తుంది. దీనిద్వారా ఇక్కడ విద్యనభ్యసించిన గ్రాడ్యుయేట్ల ఉపాధిని పెంపొందించడమే కాకుండా యూనివర్సిటీ ప్రమాణాలు కూడా మెరుగవుతాయని మంత్రి లోకేష్ వివరించారు.

## అల్యూమిని ప్రముఖులు ముందుకురావాలి

ఒకప్పుడు ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా ప్రపంచానికి ఎనలేని సేవలను అందించినప్పటికీ, వివిధ కారణాల వల్ల ఇటీవల సంవత్సరాల్లో ప్రమాణాలు దెబ్బతిన్నాయన్నది కాదనలేని సత్యం. ఎన్ఐఆర్ఎఫ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్ 2019లో 16వ స్థానంలో ఉండగా, 2024లో 25కి క్షీణించింది. అదేవిధంగా, ఓవరాల్ కేటగిరీలో 29వ స్థానం నుండి 41వ స్థానానికి పడిపోయింది. ఈ చేదు నిజాన్ని అందరూ గమనించాల్సి ఉంది. యూనివర్సిటీకి గత వైభవాన్ని పునరుద్ధరించటానికి ఈ సమావేశం కీలకమైన అడుగుగా నేను గట్టిగా విశ్వసిస్తున్నాను. ఇందుకోసం అల్యూమిని ప్రముఖులంతా దృఢమైన సంకల్పంతో ముందుకు రావాలని కోరుతున్నాను. అధునాతన ఆవిష్కరణలు, పరిశోధనల కేంద్రంగా ఆంధ్రా యూనివర్సిటీని ముందువరుసలో నిలిపేందుకు మీ వంతు సహాయ, సహకారాలు అందించాలని మంత్రి లోకేష్ కోరారు.

## ఏయు పూర్వవైభవానికి కట్టుబడి ఉన్నాం

ఆంధ్ర విశ్వవిద్యాలయానికి గత వైభవాన్ని చేకూర్చేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉంది. విద్యాప్రమాణాల మెరుగుదల లక్ష్యంగా మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, పాఠ్యాంశాలను ఆధునీకరించడం వంటి కార్యక్రమాలను చేపడుతున్నాం. అత్యుత్తమ ప్రతిభను ఆకర్షించడానికి ఫ్యాకల్టీ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లు జరుగుతున్నాయి. దీనిద్వారా ఇక్కడి విద్యార్థులు అగ్రశ్రేణి అధ్యాపకులచే మార్గదర్శకత్వం పొందుతారు. విద్యాశాఖ మంత్రిగా కేజీ నుండి పీజీ వరకు సమూల ప్రక్షాళనకు నేను కట్టుబడి ఉన్నాను. ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా పాఠ్యాంశాలను ఆధునీకరించడంతోపాటు ఉపాధ్యాయులు పూర్తిగా విద్యాబోధనపైనే దృష్టి సారించడానికి వీలుగా బోధనేతర పనులకు అధ్యాపకులను దూరంగా ఉంచుతున్నాం. యూనివర్సిటీల్లో దీర్ఘకాలంగా ఖాళీగా ఉన్న ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి చర్యలు చేపడుతున్నాం. ఉన్నత విద్యా సంస్థల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను వినియోగిస్తున్నాం. ప్రపంచ స్థాయి ఫ్యాకల్టీతో ఏయుని గ్లోబల్ ఇంక్యుబేషన్ హబ్‌గా మార్చడానికి ఇక్కడ ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

## నైపుణ్యాల మెరుగుదలకు స్కిల్ సెన్సస్

ఇప్పటివరకు ఉన్నత విద్యా వ్యవస్థలో లోపాల కారణంగా గ్రాడ్యుయేషన్ కోర్సులు చదివిన విద్యార్థులను ఉద్యోగానికి సిద్ధం చేయడంలో ఘోరంగా వైఫల్యం చెందిన మాట వాస్తవం. అమీర్‌పేట్, ఇతర చోట్ల శిక్షణా కేంద్రాల్లో కోచింగ్ తీసుకున్న విద్యార్థులు 3-4 నెలల్లో ఉద్యోగాలకు సిద్ధమవుతున్నారు. నాలుగేళ్లు ఉన్నత విద్య అభ్యసించిన వారు ఎందుకు ఆ విధంగా తయారుకాలేక పోతున్నారు. యుద్ధ ప్రాతిపదికన ఈ సమస్యను పరిష్కరించాల్సి ఉంది. ఈ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ సెన్సస్ అనే ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ను చేపట్టింది. ఇందులో పౌరులందరి నైపుణ్యాలతో కూడిన ప్రొఫైల్స్‌ను క్రోడీకరించి, నైపుణ్య అంతరాలను గుర్తిస్తారు. ఆయా ఉద్యోగాలకు అవసరమైన నైపుణ్యం, రీస్కిల్లింగ్ కోసం నైపుణ్య శిక్షణ ఇవ్వబోతున్నాం. అదేవిధంగా విశ్వవిద్యాలయంలోని విద్యార్థులందరి ప్రొఫైల్‌లు (ప్రొఫైల్= xణలు) వారి అభిరుచి, ఆకాంక్షలకు అనుగుణంగా రూపొందిస్తాం. వారికి అవసరమైన శిక్షణ కోసం మెంటార్ పరిశ్రమకు కనెక్ట్ చేసి ఉద్యోగానికి సిద్ధం చేస్తామని మంత్రి లోకేష్ తెలిపారు.

## ఏపీ మోడల్ ఎడ్యుకేషన్‌కు కృషి

ఏఐ రంగంలో అంతర్జాతీయంగా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకునేలా పాఠ్యప్రణాళికలను రూపొందించి, మెరుగైన సామర్థ్యాలతో గ్రాడ్యుయేట్లను తయారుచేయడమే మా లక్ష్యం. ఇందుకోసం కేజీ నుండి పీజీ వరకు పాఠ్యాంశాలను ప్రక్షాళన చేసి ఆంధ్రా మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెచ్చే దిశగా ప్రణాళికాబద్ధమైన కృషిచేస్తున్నాం. ఇదే సమయంలో మానవత్వం, నైతికత, మహిళలపై గౌరవం వంటి అంశాలను కూడా జోడించి సరికొత్త విద్యాబోధనకు శ్రీకారం చుట్టబోతున్నాం. భవిష్యత్ పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, కళాకారులు, సామాజిక శాస్త్రవేత్తలు, పబ్లిక్ అడ్మినిస్ట్రేటర్లు, ఉత్తమ రాజకీయవేత్తలను తయారుచేసే కర్మాగారంగా ఆంధ్రా యూనివర్సిటీని తీర్చిదిద్దాలన్న మా సంకల్పానికి మీ వంతు సహకారం అందించండి. అందరం కలసి ఆంధ్రా యూనివర్సిటీని ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుదాం. ఈ మహోన్నత లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం వహించాల్సిందిగా కోరుతున్నాను. ఆంధ్రా వర్సిటీ కీర్తిప్రతిష్ఠలను పునరుద్ధరించే యజ్ఞంలో మేము సైతం అంటూ ముందుకు రావాలని అల్యూమిని ప్రముఖులకు మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.



# ఏయూకి పూర్వ వైభవం తెద్దాం..



ఆంధ్రా యూనివర్శిటీ (ఏయూ) పూర్వ విద్యార్థుల వార్షిక సమావేశం శనివారం విశాఖలో జరిగింది. రాష్ట్ర విద్య ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ గౌరవ అతిథిగా హాజరయ్యారు. గతంలో వైభవోపేతంగా విజ్ఞాన సాగరంగా విరాజిల్లిన ఆంధ్రా యూనివర్శిటీకి పూర్వ వైభవం తెచ్చేందుకు పూర్వ విద్యార్థులు కంకణం కట్టుకోవాలని మంత్రి లోకేష్ పిలుపు ఇచ్చారు. సరస్వతీ నిలయంలా వెలుగొందిన విశ్వవిద్యాలయ ఘన కీర్తిని పునరుద్ధరించేందుకు పూర్వ విద్యార్థులు ముందుకు రావాలని కోరారు.























# కుంభమేళాకు మీరురావాలి

### సీఎం చంద్రబాబుకు యూపీ సీఎం ఆహ్వానం

అమరావతి (చైతన్య రథం): జనవరి 13నుంచి ఫిబ్రవరి 26వరకు ఉత్తర్రప్రదేశ్‌లోని తీర్థరాజ్ ప్రయాగరాజ్ లో జరిగే మహా కుంభమేళాకు రావాలని సీఎం చంద్రబాబును యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆహ్వానించారు. ఈమేరకు శనివారం సీఎం చంద్రబాబుకు యోగి ఆదిత్యనాథ్ ఆహ్వాన లేఖను పంపారు. యూపీ డిప్యూటీ సీఎం కేశవ్ ప్రసాద్ మౌర్య, బీజేపీ ఏపీ వ్యవహారాల ఇంచార్జ్ సిద్ధార్థ్‌నాథ్‌సింగ్ ఆహ్వాన పత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంనుంచి వచ్చే సాంస్కృతిక బృందాలతోపాటు ఆయా సంస్థల ప్రతినిధులకు యూపీ ప్రభుత్వం తరపున సహకారం అందిస్తామని లేఖలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి గంగాజలం ఇచ్చారు. ఆహ్వాన లేఖను తీసుకొచ్చిన నేతలను సీఎం చంద్రబాబు సత్కరించారు.

## కాకినాడ సెజ్ బాధితులకు న్యాయం చేయండి

### - సీఎం చంద్రబాబుకు యనమల లేఖ



అమరావతి (చైతన్యరథం): కాకినాడ సెజ్ బాధితులైన పేద బీసీ రైతులు, మత్స్యకారులకు న్యాయం చేయాలని సీఎం చంద్రబాబుకి టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు లేఖ రాశారు. కాకినాడ సెజ్‌లో చిన్న రైతులు, మత్స్యకారుల నుంచి భూములు కొనుగోలు చేసిన పెద్ద కంపెనీలు లాభపడ్డాయని తెలిపారు. కేవీ రావు తక్కువ ధరకు సెజ్‌లో భూమిని కొనుగోలు చేసి జీఎంఆర్ సంస్థలకు రూ. వందల కోట్లకు విక్రయించారని, తరువాత వైసీపీ అధినేత జగన్ బినామీ అయిన అరబిందోకు దాదాపు రూ.4వేల కోట్లకు అమ్మారని ఆరోపించారు. కాకినాడ పోర్టు ద్వారా లబ్ది పొందిన వాటిల్లో దివీస్ కూడా ఒకటని యనమల రామకృష్ణుడు వెల్లడించారు. భూమిని కోల్పోవడంతోపాటు, సముద్ర, వాయు కాలుష్యం వల్ల పేదలైన బీసీ వర్గాలు ఈ వ్యవహారంలో తీవ్రంగా నష్టపోయాయని యనమల తెలిపారు. సెజ్ కోసం దాదాపు 10వేల ఎకరాలు కోల్పోయిన వారి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. కోన ఆటవీవాసులకు అనుకూలంగా ప్రభుత్వం చర్యలు ప్రారంభించకుంటే, వారు సమస్యల కోసం నిరంతరం పోరాడాల్సి వస్తుందన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే చెన్నైలోని ఎన్జీటీ, కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ, ఏపీ పొల్యూషన్ బోర్డులకు లేఖలు రాశానని యనమల వెల్లడించారు. పేదల నుంచి తక్కువ ధరకు బలవంతంగా భూములు కొనుగోలు చేసింది వైసీపీ నేతలేనని ఆరోపించారు. రైతుల్ని మోసం చేసిన వారిలో వైసీపీ ప్రభుత్వంలోని మంత్రి, స్థానిక ఎమ్మెల్యేలు ఉన్నారని తెలిపారు. సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వం ఆ భూములను అసలైన రైతులకు ఇప్పించాలని డిమాండ్ చేశారు. కబ్జా భూములు కావడంతో అక్రమ రిజిస్ట్రేషన్లను రద్దు చేయవచ్చునని తెలిపారు.

# కష్టాల కడలిలో అక్కాచెల్లెళ్లు..

## అన్నలా అండగా మంత్రి లోకేష్

- యువగళం పాదయాత్ర హామీని నెరవేర్చిన మంత్రి
- కోవిడ్ మహమ్మారితో తండ్రిని, ఆస్తిని కోల్పోయిన అక్కాచెల్లెళ్లు
- యువగళంలో కలిసి చదువుకు సాయం కోసం విజ్ఞప్తి
- వారి చదువులకు సాయం చేస్తూ ఆదుకున్న మంత్రి







అమరావతి (చైతన్యరథం): ప్రజా నాయకుడు అంటే కష్టాల్లో ఉన్నవారికి అండగా ఉండి.. వారి కన్నీరు తుడవడమే అని నిరూపిస్తున్నారు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్. కోవిడ్ మహమ్మారితో తండ్రిని, ఉన్న ఆస్తిని కోల్పోయిన అక్కచెల్లెళ్లకు అన్నగా అండగా ఉంటానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు. గతంలో నంద్యాల యువగళం సభలో పురందేశ్వరి అనే బీటెక్ విద్యార్థిని కన్నీటిపర్యంతం అవుతూ యువనేతకు తమ కష్టాలు చెప్పుకున్నారు. కరోనాతో తండ్రి చనిపోగా.. ఉన్న ఆస్తిని వైద్యానికి ఖర్చు చేశామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తాను, తన సోదరి స్నేహలత మధ్యలోనే చదువును ఆపేయాల్సి వచ్చిందని కన్నీటిపర్యంతమయ్యారు. వారి కష్టాలను విని చలించిపోయిన యువనేత... అన్నగా అండగా ఉంటానని, ఇద్దరినీ చదివించే బాధ్యత అన్నగా తాను తీసుకుంటానని సభలో హామీ ఇచ్చారు. దీంతో ఆమె సోదరి స్నేహలతకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ద్వారా ఉచితంగా విద్య అందిస్తున్నారు. పురందేశ్వరి ఇంజనీరింగ్ విద్యకు అయ్యే ఫీజును భరిస్తున్నారు. ఈ మేరకు డిసెంబర్ 6వ తేదీన కాలేజీ ఫీజు రూ.1,45,000 చెల్లించారు. మానవత్వంతో స్పందించి తమకు అన్నలా అండగా నిలిచిన మంత్రి నారా లోకేష్‌కు పురందేశ్వరి, స్నేహలత కృతజ్ఞతలు తెలిపారు.

### మరో అల్ప పీడనం

# రాష్ట్రానికి వర్షసూచన

అమరావతి (చైతన్యరథం): ఆగ్నేయ బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడింది. క్రమంగా ఇది పశ్చిమవాయువ్య దిశగా కదులుతోందని, వచ్చే 24 గంటల్లో అల్పపీడనం మరింత బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ నెల 11 నాటికి శ్రీలంక-తమిళనాడు తీరానికి చేరుకునే అవకాశం ఉందని వాతావరణశాఖ అంచనా వేసింది. ఈ నెల 12వ తేదీ నాటికి వాయుగుండగా బలపడే అవకాశం ఉంది. దీని ప్రభావంతో.. ప్రధానంగా ఆంధ్రప్రదేశ్, యానాంల్లో భారీ ఈదురు గాలులు వీస్తాయి. అలాగే.. దక్షిణ కోస్తాంధ్ర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయి. ఇప్పటికే రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో ఆకాశం నల్లటి మేఘాలతో నిండిపోయింది. ఆయా చోట్ల తేలికపాటి వర్షాలు కురుస్తున్నాయి. శనివారం పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, విశాఖపట్నం, ఉభయ గోదావరి జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిశాయి. ఇదిలాఉంటే.. రానున్న రెండు రోజుల్లో అల్లూరి సీతారామరాజు, తూర్పు గోదావరి, కాకినాడ, కోనసీమ, పల్నాడు, ఎన్టీఆర్, ప్రకాశం, పశ్చిమ గోదావరి, నెల్లూరు, చిత్తూరు, జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

# పిల్లలకు బంగారు భవిష్యత్ ప్రభుత్వ ధ్యేయం



- విద్యారంగానికి ఏడాదికి రూ.14 వేల కోట్లు ఖర్చు
- పేరెంట్-టీచర్ సమావేశంలో మంత్రి నాదెండ్ల

పార్వతీపురం (చైతన్యరథం): విద్యారంగానికి ప్రభుత్వం ఏటా రూ.14 వేల కోట్లు వెచ్చిస్తోందని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. శనివారం పార్వతీపురం మండలం నర్సీపురంలో జరిగిన మెగా పేరెంట్స్-టీచర్స్ డే సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల భవిష్యత్తు కోసం పునరంకితం కావాలని పిలుపు ఇచ్చారు. పిల్లలకు బంగారు భవిష్యత్తును అందించేందుకు ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తోందన్నారు. పిల్లలను చదువు వైపు ప్రోత్సహించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి మౌలిక సదుపాయాలు ఉన్నాయని, ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. దేశానికి ఉపయోగపడే పౌరులను అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. భావి పౌరుల కోసం ప్రభుత్వం తాగునీరు, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనంతో పాటు మరెన్నో అందజేస్తోందని తెలిపారు. గత ఐదేళ్లలో భారత ప్రభుత్వం ప్రతి ఏటా రూ.4 వేల కోట్లు విడుదల చేస్తున్నప్పటికీ, పాఠశాలల్లో మౌలిక వసతులు కనిపించడం లేదన్నారు. రాబోయే 30 ఏళ్ల అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్ డాక్యుమెంట్లను సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి ప్రాంతంలో పెట్టుబడులను ఆకర్షించడమే ముఖ్యమంత్రి లక్ష్యంగా పెట్టుకున్నారని చెప్పారు. తల్లిదండ్రులు.. పిల్లలను క్రీడలు, పర్యావరణాభివృద్ధికి అనుమతించాలని, డ్రగ్స్‌కు అలవాటు పడకుండా చూడాలని మంత్రి కోరారు. పంచాయతీల పని వ్యవస్థ, పౌరుని బాధ్యతలను పెంపొందించడానికి పాఠశాలల్లో "బాల పంచాయితీ" భావనను అనుసరించాలని ఆయన సూచించారు. పిల్లలు "తిరిగి ఇవ్వడం విధానం" గురించి ఆలోచించాలని ఆయన ఉద్బోధించారు.

పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర మాట్లాడుతూ టీచర్లు, తల్లిదండ్రుల సమావేశం అనే మంచి కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటిని సాకారం చేసుకునేందుకు పట్టుదలతో కృషి చేయాలని పిలుపు ఇచ్చారు.

జిల్లా కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో సుమారు 1590 పాఠశాలలు ఉన్నాయని, 95 వేల మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని తెలిపారు. జిల్లాలో మై స్కూల్ మై ప్రైడ్ కార్యక్రమాన్ని చేపట్టి పిల్లలకు సలహాలు ఇస్తూ, మార్గనిర్దేశం చేస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, సబ్ డివిజనల్ పోలీసు అధికారి అంకితా సురానా, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## పొలంలో ధాన్యాన్ని పరిశీలించిన మంత్రి నాదెండ్ల

పార్వతీపురం: పార్వతీపురం మన్యం జిల్లాలోని పొలాల్లో ధాన్యాన్ని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పరిశీలించారు. శనివారం జిల్లాలో పర్యటించిన మంత్రి పార్వతీపురం మండలం పెదబొండపల్లి పొలాల్లో వరి ధాన్యాన్ని పరిశీలించి, గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో ధాన్యం కొనుగోలు పరికరాలను పరిశీలించారు. రైతులతో ముఖాముఖి మాట్లాడుతూ మంచి దిగుబడి, ఆదాయాన్ని పొందడానికి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో కొత్త ఆలోచనలు, కొత్త విధానాలు, కొత్త సంస్కరణలతో ముందుకు రావాలని సూచించారు. వరి కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతుల సమస్యలు ప్రభుత్వానికి తెలుసని, ఆర్థికంగా భారం ఉన్నప్పటికీ రైతులను ఆదుకునేందుకు తనవంతు కృషి చేస్తోందన్నారు. ఉత్తరాంధ్ర సాగునీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి చంద్రబాబుకి మంచి అవగాహన ఉందన్నారు. ప్రతి నీటి చుక్కను సద్వినియోగం చేసుకునేలా నదుల అనుసంధానంపై ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ప్రభుత్వంపై రైతులు నమ్మకం ఉంచాలని కోరారు. మంత్రి అడిగిన ప్రశ్నలకు రైతులు సమాధానమిస్తూ వరి కొనుగోలు విధానంపై హర్షం వ్యక్తం చేస్తూ 24 గంటల్లో డబ్బులు అందుతున్నాయన్నారు. గత సంవత్సరం వరకు, మేము డబ్బుల కోసం సంవత్సరం వరకు ఎదురుచూడాల్సి వచ్చేదన్నారు. జంఝావతి ప్రాజెక్టును పూర్తి చేస్తే తమకు సాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా తీరతాయని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు.



పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర, జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక, పార్వతీపురం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, జిల్లా వ్యవసాయ అధికారి కె రాబర్ట్ పాల్, అధికారులు, అధికారులు పాల్గొన్నారు.

# పాఠశాల స్థలాలు కబ్జా చేస్తే గూండా యాక్ట్ కింద కేసులు

- కడప జిల్లాలో ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలి
- సినిమాల్లో నిజమైన హీరోలు లేరు.. టీచర్లు, సైనికులే హీరోలు
- కార్పొరేట్ విద్యాసంస్థలకు ధీటుగా పాఠశాలలు ఎదగాలి
- మున్సిపల్ హైస్కూల్ వంటశాల నవీకరణకు సొంత నిధులు
- ఆడబిడ్డల భద్రత బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది
- ప్రతి స్కూల్లో సీసీ కెమెరాల ఏర్పాటుపై సీఎం ఆలోచన చేస్తున్నారు
- మాదకద్రవ్యాలు, సామాజిక మాధ్యమాలపై అప్రమత్తంగా ఉండాలి
- చదువుల గడ్డ కడప.. అందుకే ఇక్కడకు రావాలని నిర్ణయించుకున్నా
- జిల్లా నుంచి ఇద్దరు ముఖ్యమంత్రులైనా తాగునీటి సమస్య తీరలేదు
- కడప సహా రాయలసీమలో తాగునీటి కష్టాలు తీర్చేందుకు కృషిచేస్తాం
- తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశంలో ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్



కడప(చైతన్యరథం): పాఠశాలలు, ప్రభుత్వ ఆస్తుల కబ్జాకు పాల్పడే వ్యక్తులపై గూం డా యాక్ట్ కింద కేసులు పెడతామని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ హెచ్చరించారు. కడప జిల్లాలో పాఠశాలల ఆక్రమణలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. శనివారం కడప నగరం మద్రాస్ రోడ్డులోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో నిర్వహించిన మెగా తల్లిదండ్రులు, ఉపా ధ్యాయుల ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాల విద్యార్థులతో ముఖాముఖి సమావేశమయ్యారు.

పాఠశాలలోని వంటశాల నవీకరణకు నిధుల కొరత ఉందన్న విషయం కలెక్టర్ ద్వారా తెలుసుకుని అందుకు అయ్యే ఖర్చు మొత్తం తన సొంత ట్రస్ట్ నుంచి అందజేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమావేశంలో ప్రసంగించారు. విద్యార్థు లకు సరైన చదువు ఇవ్వకపోతే సమాజం అభివృద్ధి చెందదన్నారు. పాఠశాలలు, విద్యార్థుల సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని తెలిపారు. ప్రభుత్వం వద్ద నిధులు లేకున్నా మనస్సు పెద్దదని, తమ దృష్టికి వచ్చిన ప్రతిసమస్య పరిష్కారానికి దారులు వెతుకుతున్నామని చెప్పారు. విద్యార్థుల భవిష్యత్తును ముందుకు తీసుకువెళ్లడమే లక్ష్యంగా ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి 44 వేల పాఠశాలల్లో కోటి మంది విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొనేలా ముఖ్యమంత్రి చంద్ర బాబు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో మెగా టీచర్స్, పేరెంట్స్ సమావేశాలు ప్రభుత్వం ఏర్పాటు చేసిందని వివరించారు.

### మహనీయులు పుట్టిన నేల రాయలసీమ

ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమావేశానికి నేను కడప ఎంచుకోవడానికి కారణం రాష్ట్రంలోనే అత్యధిక గ్రంథాలయాలతో వెలసిల్లిన ప్రాంతం ఇది. కడప చదువుల గడ్డ. అన్నమయ్య, వేమన, మొల్ల, పుట్టపర్తి నారాయణాచార్యులు, కేవీరెడ్డి, తరిమెల నాగిరెడ్డి, ఉయ్యాలవాడ నరసింహారెడ్డి వంటి మహనీయులు పుట్టిన నేల. రాయలసీమ అంటే వెనుకబాటు కాదు. అవకాశాలను ముందుండి నడిపించే ప్రాంతం. ఈ ప్రాంతానికి పూర్వవైభవం తెస్తాం. ప్రభుత్వ పాఠశాలలు బలపడాలని నేను కోరుకుంటాను. ప్రభుత్వ పాఠశాలు కార్పోరేట్ స్కూళ్లతో సమంగా అభివృద్ధి చెందాలి. అందుకు కేంద్రం స్కీములు, నిధులు ఉన్నాయి. వాటిని సద్వినియోగం చేసుకుంటే కార్పొరేట్ స్కూళ్లకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను ముందుకు తీసుకువెళ్లవచ్చు. కేంద్ర ప్రభుత్వ నిర్దేశకత్వంలో 21వ శతాబ్దానికి భావి భారతపౌరు లను అందించేలా ముందుకు వెళ్లాలి. మీ బిడ్డల భవిష్యత్తుకు బాటలు వేసేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. తల్లిదండ్రులు సమస్యలు మా దృష్టికి తీసుకువస్తే వాటిని తీర్చే బాధ్యత మేము స్వీకరిస్తాం.

### నా తల్లిదండ్రులు నాకు విలువలు నేర్పారు

మాదకద్రవ్యాల వ్యాప్తి విద్యార్థుల భద్రతపై ప్రభావం చూపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా మాదక ద్రవ్యాల వ్యాప్తి భారీగా పెరిగిపోయింది. సోషల్ మీడియా విస్తృతి కూడా ప్రభావం చూపుతోంది. పిల్లలు సోషల్ మీడియా తక్కువగా వాడేలా చూడాల్సిన బాధ్యత తల్లి దండ్రులపైనా ఉంది. స్మార్ట్ ఫోన్‌ను చదువు కోసం, అభివృద్ధి చెందడం కోసం వాడుతున్నారా లేక చెడు మార్గాల వైపు వెళ్లేందుకు వాడుతున్నారా అనేది గమనిస్తుండాలి. దీంతో పాటు ఆడబిడ్డల భద్రత కూడా కీలకం. కర్నూలు జిల్లాలో స్కూలుకు వెళ్లి సుగాలి ప్రీతి అనే విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో చనిపోయింది. చనిపోయి ఏళ్లు గడుస్తున్నా దోషులకు శిక్ష పడలేదు.కూటమి ప్రభుత్వం ఏర్పాటుఅయ్యాక సుగాలి ప్రీతి కేసు విచారణ వేగవంతం చేశాం. ఆడబిడ్డల భద్రత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది. అలాగే ప్రతిస్కూల్లో సీసీ కెమెరాలు ఏర్పాటుపై కూడా ముఖ్యమంత్రి ఆలోచన చేస్తున్నారు. సమస్యలు రాకుండా ఉండాలి అంటే తమ బిడ్డలు, పరిసర ప్రాంతాల్లో పరిస్థితుల పట్ల తల్లిదండ్రుల అప్రమత్తత కూడా అవసరం. తల్లిదండ్రుల ఆలోచనలకు అనుగు ణంగానే పిల్లలు పెరుగుతారు. మీ బిడ్డలకు యోగి వేమన సంస్కారం నేర్పాలి. నా తల్లిదండ్రులు చదువుకున్నది తక్కువే అయినా నాకు విలువలు నేర్పారు.

### టీచర్లకు అత్యధిక వేతనం ఇచ్చే రోజు రావాలి

విద్యార్థులు బాగా చదువుకోవాలి అంటే మంచి దేహదారుఢ్యంతో కూడిన ఆరోగ్యం ఉండాలి. విద్యార్థులకు సరైన పోషకాలు అందేందుకు ఏం చేయాలనే అంశంపై అధ్యయనం చేస్తాం. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత ముందుకు తీసుకు వెళ్లే విధంగా క్యాబినెట్‌లో చర్చిస్తాం. దేశం బాగుండాలి అంటే మనం పెట్టుబడి పెట్టాల్సింది కాంట్రాక్టర్ల మీద కాదు. అధ్యాపకులు మంచి విలువలు ఉన్న బోధన చేస్తే దేశం బలంగా ఉంటుంది. నా టీచర్ చెప్పిన పాఠాల వల్లే నాకు దేశానికి సేవ చేయాల న్న ఆసక్తి పెరిగింది. దేశంలో అత్యధిక వేతనం టీచర్లకు వచ్చే రోజు రావాలని మనస్ఫూ ర్తిగా కోరుకుంటాను. ఆ దిశగా ప్రయత్నం చేస్తాను. టీచర్లకు కూడా పౌష్టిక విలువలతో కూడిన ఆహారం అవసరం. తరగతి గదుల్లో పాఠాలు చెప్పడం ద్వారా వారు అలసిపో తుంటారు.

### టీచర్లే నిజమైన హీరోలు

నా హీరోలు నా టీచర్లు. హీరోలు సినిమాల్లో మాత్రమే ఉండరు. నిజమైన హీరోలు మన కళ్ల ముందే ఉంటారు. జాతీయస్థాయిలో కడప మున్సిపల్ స్కూల్ విద్యార్థినికి బ్రాంజ్ మెడల్ గెలిచే స్థాయికి తీసుకువెళ్లిన టీచర్ నిజమైన హీరో. సింహం గడ్డం గీసుకుంటుంది నేను గీసుకోను అని డైలాగులు సినిమాల్లో చెబితే వెనుక రీ రికార్డింగులు వస్తాయి. హీరో నడిచినా దానికి రీ రికార్డింగ్ ఉంటుంది.కానీ వనజీవి రామయ్య, దశ రథ్ మాంజీ వంటి వారు నడుస్తుంటే రీ రికార్డింగులు ఉండవు. కార్గిల్‌లో చనిపోయిన యుద్ధవీరులకు, టీచర్లకు రీ రికార్డింగులు ఉండవు. ఆ సైనికులు, టీచర్లే నిజమైన హీరో లు..వారిని గౌరవించాలి. మనం హీరోలను చూసుకోవాల్సింది సినిమాల్లో నటించే వారి లో కాదు టీచర్లలో హీరోలను చూసుకోవాలి.

### ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి

కడపలో తాగునీటి సమస్యను ఎమ్మెల్యే మాధవి తన దృష్టికి తీసుకువచ్చారు. కడపలో ఇంత నీటి సమస్య ఉందని నేను అనుకోలేదు. ఈ ప్రాంతం నుంచి ఇద్దరు సీఎంలు అయినందున సమస్య తీరిపోయిందనుకున్నాను. ఉపాధిహామీ నిధులు కేవలం గ్రామాల్లో అభివృద్ధికే నిర్దేశించబడ్డాయి. పట్టణ ప్రాంతాలో తాగునీటి సమస్య పరిష్కారానికి అమృత్ స్కీము కింద అవకాశాలు ఉన్నాయి. వాటిని పరిశీలిస్తాం. 2014, 2019 మధ్య ఉద్దానం సమస్యను బయటకు తీసుకువస్తే ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబు రూ.61 కోట్లతో ఉద్దానం ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లారు. కూటమి ప్రభుత్వంలో పులివెందుల తాగునీటి ప్రాజెక్టుకు రూ.45కోట్లు ఇచ్చాం. తాగునీటి కోసం ఎక్కడా ఇబ్బంది రాకూడదన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం.నీటిసమస్య తీర్చి కడప ప్రజలను ఆదుకుంటామని మాటిస్తున్నా ను. తాగునీటి సమస్య తీర్చి మౌలిక సదుపాయాల పరిష్కారంపై దృష్టి సారిస్తాం.

### పాఠశాలల విలీనం సమస్యల పరిష్కారం దిశగా ఆలోచన

కడప మున్సిపల్ కార్పోరేషన్ హైస్కూల్ వంటశాల నవీకరణకు నిధుల అవసరం ఉందన్న విషయాన్ని కలెక్టర్ నా దృష్టికి తీసుకువచ్చారు. అందుకు ఎంత ఖర్చు అయితే అంత నా సొంత ట్రస్ట్ నుంచి నిధులు ఏర్పాటు చేస్తాను. ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన విద్యార్థులు, అధ్యాపకులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందించేందుకు నిధులు అవసరం అయితే సమకూర్చేందుకు సిద్ధంగా ఉన్నాను. గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విలీనం నిర్ణయం కారణంగా ఆడబిడ్డలు స్కూళ్లకు వెళ్లలేకపోతు న్నారన్న విషయం మా దృష్టికి వచ్చింది. కలెక్టర్ల సమావేశం నాటికి వారికి గ్రామాల ను కలుపుతూ వాహన సదుపాయం ఏర్పాటు చేసే అంశం మీద నిర్ణయం తీసుకుం టాం. కడప, రాయలసీమ తెగింపు ఉన్న బలమైన నేల. ఇక్కడ విద్యార్థులు ఇక్కడే చదువుకోవాలి..ఇక్కడే ఉద్యోగాలు రావాలి. మీకు ఏమైనా సమస్య లు ఉన్నా మా దృష్టికి తీసుకురండి. పరిష్కారానికి మేము కృషిచేస్తాం. ఇక్కడకు వచ్చిన విద్యార్థులందరికీ బంగారు భవిష్యత్తు ఉండాలి. అధ్యాపకులు, తల్లిదండ్రుల కలయికను మరింత ముందుకు తీసుకువెళ్లాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కడప ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవిరెడ్డి, ఎమ్మెల్యేలు పుట్టా చైతన్యరెడ్డి, వరదరాజు లరెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎమ్.వి.రామచంద్రారెడ్డి, పంచాయతీరాజ్ గ్రామీణాభి వృద్ధి శాఖ డైరెక్టర్ కృష్ణతేజ, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ అతిథిసింగ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు భేష్

- రాష్ట్ర అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహకారం
- కేంద్ర గృహనిర్మాణ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్
- విజయవాడ, విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టులు.
- గృహనిర్మాణానికి నిధులపై సానుకూల స్పందన
- ఏపీజెన్‌కో, ఏపీ ట్రాన్స్‌కో, డిస్కమ్‌లపైనా సమీక్ష
- పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కొలుసు, నారాయణ, గొట్టిపాటి

విజయవాడ(చైతన్యరథం): గృహ నిర్మాణం, పురపాలక, పట్టణాభివృద్ధి, విద్యుత్ రంగాలకు సంబంధించి ఏపీకి కేంద్రం నుంచి పూర్తి సహకారం ఉంటుందని కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల, ఇంధన శాఖల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ భరోసా ఇచ్చారు. శనివారం విజయవాడలోని నోవాటెల్‌లో రాష్ట్ర గృహ నిర్మాణం, విద్యుత్, పురపాలక పట్టణాభి వృద్ధి శాఖలపై ఆయన సమీక్షించారు. రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార, పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి, పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి పి.నారాయణ, విద్యుత్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యారు. ఆయా శాఖల పనితీరు,రాష్ట్ర ప్రభుత్వ చర్యలు, కేంద్ర ప్రభుత్వ సహకారాన్ని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు కేంద్రమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యుత్, హౌసింగ్,అర్బన్ అఫైర్స్ శాఖల మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు పనితీరు చాలా బాగుందన్నారు. గృహ నిర్మాణ, పురపాలక పట్టణాభివృద్ధి, ఇంధన రంగాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రశంసించారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు.



### మంత్రుల వినతులకు సానుకూల స్పందన

రాష్ట్ర గృహ నిర్మాణ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో పీఎంఏవై అర్బన్ 2.0కి శ్రీకారం చుట్టామని వివరిస్తూ పీఎంఏవై-యు, హౌసింగ్ లేఅవుట్లలో మౌలిక సదుపాయాల కల్పనకు త్వరితగతిన నిధులు మంజూరు చేయాలని కోరారు. గత ప్రభుత్వం లేఅవుట్లలో మౌలిక సదుపాయాలను పట్టించుకోలేదన్నారు. దీంతో చాలామంది ఇప్పటికీ గృహ ప్రవేశానికి నోచుకోలేకపోతున్నారని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి పార్థసారథి ప్రతిపాదనలకు కేంద్రమంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభి వృద్ధి మంత్రి పి.నారాయణ మాట్లాడుతూ విజయవాడ, విశాఖపట్నం మెట్రో రైల్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కోరారు. ఆయా ప్రాజెక్టులకు సంబంధించి గతంలోనే కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు కూడా జరిగాయని వివరించారు. అలాగే అమృత్ 2 పథకం పనులు కొనసాగింపునకు సహకరించాలని కోరుతూ గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అమృత్ పథకం అమలుకు నోచుకోని తీరును వివరించారు. మంత్రి నారాయ ణ ప్రతిపాదనలకు కేంద్రమంత్రి ఖట్టర్ సానుకూలంగా స్పందించారు. అనంతరం ఖట్టర్ ను మంత్రులు కొలుసు పార్థసారథి, పి.నారాయణ, గొట్టిపాటి రవికుమార్ జ్ఞాపిక, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. అంతకు ముందు విజయవాడ నోవాటెల్‌కు చేరుకున్న కేంద్రమంత్రి ఖట్టర్‌కు కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, రాష్ట్ర మంత్రులు గొట్టిపాటి రవికుమార్, పి.నారాయణ, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి, విజయవాడ మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీలు విజయానంద్, అజయ్‌జైన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ కన్నబాబు, హౌసింగ్ ఎండీ రాజాబాబు, పురపాలక శాఖ కమిషనర్ హరినారాయణన్, ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కీర్తి, టిడ్కో ఎండీ సునీల్‌కుమార్ రెడ్డి, మెప్మా ఎండీ తేజ్ భరత్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ అనిల్‌కుమార్‌రెడ్డి, ప్రజారోగ్య విభాగం ఇంజనీరింగ్ చీఫ్ మరియన్న తదితరులు పాల్గొన్నారు.






# పిల్లల భవిష్యత్‌కు బాట వేసేది పేరెంట్స్, టీచర్లే

- విద్యార్థి దశలోనే వారి జీవితానికి పునాది వేయాలి
- మెరుగైన ఫలితాలు సాధనే లక్ష్యంగా సమావేశాలు
- పాఠశాలల్లోనూ ఈగిల్ టీమ్స్ ఏర్పాటు చేస్తాం
- మొబైల్, గంజాయి, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి
- విద్యారంగంలో మచిలీపట్నానికి పూర్వవైభవం తెస్తా
- నేషనల్ కాలేజీలో ఇన్నోవేషన్ కేంద్రంగా మారుస్తాం
- జనవరి 2, 3 తేదీల్లో యువ కెరటాలు కార్యక్రమం
- గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ మంత్రి కొల్లు రవీంద్ర



మచిలీపట్నం(చైతన్యరథం): విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యంగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహిస్తున్నట్లు గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మచిలీపట్నం నియోజకవర్గం రుస్తుంబాద నగర పాలక బాలికల పాఠశాలలో శనివారం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. పిల్లల జీవితాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకం. అలాంటిది ఇద్దరూ కలిసి నిర్ణయా లు తీసుకుంటే మరింత మెరుగైన ఫలితాలు సాధించడమే కాక వారి భవిష్యత్తుకు బాట లు వేయవచ్చన్న సంకల్పంతోనే ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని వివరించారు. రాష్ట్రంలో 18 లక్షల మందికి పైగా విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదు వుతున్నారు.. ప్రైవేటు స్కూళ్లకు ఏ మాత్రం తీసిపోని విధంగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.

### డాక్టర్‌ను కావాలని...

డాక్టర్‌ను చేయాలని నా తల్లి తపించినా సాకారం కాలేదు. పేదలు విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో నందమూరి తారక రామారావు స్కూళ్లలో మధ్యాహ్న భోజనానికి శ్రీకారం చుట్టారు. ప్రభుత్వ స్కూళ్లలో మెరుగైన సదుపాయాల కల్పనకు ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఇంటర్మీడియట్ పిల్లలకు జగన్‌రెడ్డి మధ్యాహ్న భోజనం నిలిపివేస్తే తిరిగి దాన్ని పునరుద్ధరించాం. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా తెలుగువారి సత్తా ఏంటో కనిపిస్తుంది. ఒకప్పుడు ఐటీకి చంద్రబాబు వేసిన పునాదులే నేటి ఏపీ, తెలంగా ణలో ఇంతమంది ఐటీ ఉద్యోగులకు కారణం. చంద్రబాబు ఎంతమందికి జీవితాన్నిచ్చారో..మొన్న అరెస్టు చేసినప్పుడు వారందరూ చూపిన కృతజ్ఞతకు నిదర్శనం. తొలిసారి గా మహిళలకు యూనివర్శిటీ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానిదేనన్నారు.

### 2,3 తేదీల్లో మచిలీపట్నంలో యువకెరటాలు

తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలి..నా స్కూల్, నా టీచర్స్‌కు మంచి పేరు తెచ్చేందుకు కట్టుబడి ఉంటానని ప్రతిన పూని ముందుకు వెళ్లాలి. పుట్టిన ఈ గడ్డకు ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యంతో అడుగులు వేసినప్పుడే మన జీవితాని కి సార్థకత లభిస్తుంది. మచిలీపట్నం అంటే విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం కలిగి న ప్రాంతం..మళ్లీ పూర్వవైభవం కల్పించేలా మచిలీపట్నం గ్లోబల్ కేపబుల్ కేంద్రం కావాలని ఆకాంక్షిస్తున్నా. త్వరలోనే నేషనల్ కాలేజీలో ఇన్నోవేషన్ కేంద్రంగా మచిలీప ట్నం మారుస్తాం. పాలిటెక్నిక్ కాలేజీకి శాశ్వత భవనం నిర్మించబోతున్నాం. విద్యారం గాన్ని బలోపేతం చేసేందుకు అన్ని రకాలుగా సహకారం అందించబోతున్నాం. జనవరి 2, 3 తేదీల్లో మచిలీపట్నం కేంద్రంగా యువ కెరటాలు కార్యక్రమానికి శ్రీకారం చుట్ట బోతున్నాం. విద్యార్థులు కూడా ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా ముందుకురావాలి.

### ఎలాంటి సహకారం కావాలన్నా ముందుంటా

మొబైల్ వినియోగానికి విద్యార్థులు ఎంత దూరంగా ఉంటే అంత మంచిది. అదే సమయంలో స్కూళ్లు, కాలేజీల్లో కూడా గంజాయి, డ్రగ్స్ వినియోగం పెరిగింది. వాటిని నియంత్రించేందుకు ఈగిల్ టీమ్స్ ఏర్పాటు చేస్తున్నాం. గంజాయి, డ్రగ్స్ లాంటి వాటిపై డేగ కన్ను వేస్తున్నాం. స్కూళ్ల అభివృద్ధికి పూర్వవిద్యార్థులు కూడా ముందుకు వస్తుండడం అభినందనీయం..వారి సేవలను కూడా సద్వినియోగం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. గత విద్యా సంవత్సరంలో 98 శాతం ఉత్తీర్ణత రావడం సంతోషంగా ఉం ది.. అంతటితో ఆగిపోకుండా 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని మనస్ఫూర్తిగా కోరు కుంటున్నానని ఆకాంక్షించారు. ఎలాంటి సహకారం కావాలన్నా అండగా నిలిచేందుకు తోడుగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయ ణ, జనసేన ఇన్‌చార్జి బండి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేశాన్ని క్షయరహితంగా మార్చేందుకు పూర్తి సహకారం

- కేంద్రానికి వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ భరోసా
- క్షయ నిర్మూలనకు 100 రోజుల విస్తృత ప్రచారం
- రాష్ట్రంలో విజయనగరం జిల్లా ఎంపిక



అమరావతి (చైతన్యరథం): భారతదేశాన్ని క్షయరహిత దేశంగా మార్చే లక్ష్యాన్ని చేరేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ పూర్తిగా సహకరిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం శనివారం ప్రారంభించిన "ని-క్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్" విజయవంతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తామని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జేపీ నడ్డాకు హామీ ఇచ్చారు. నేషనల్ టీబీ ఎలిమినేషన్ ప్రోగ్రామ్ (ఎన్‌టీఈపీ) కింద, "ని-క్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్"ను కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా 347 జిల్లాల్లో ప్రారంభించింది. మన రాష్ట్రంలో విజయనగరం జిల్లాను ఈ ప్రచారం కోసం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా, కేంద్ర మంత్రి జేపీ నడ్డా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సత్యకుమార్ యాదవ్‌తో మాట్లాడారు. దేశవ్యాప్తంగా 25.52 లక్షల మంది టీబీ రోగులు ఉన్నారని, ప్రతి లక్ష మందికి 179 బాధితులు ఉన్నారని వెల్లడించారు. విజయనగరం జిల్లాలో "ని-క్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్"ను విజయవంతం చేయాలని మంత్రిని కోరారు. కేంద్ర మంత్రి విజ్ఞప్తిపై సత్యకుమార్ యాదవ్ సానుకూలంగా స్పందించారు.

రాష్ట్రాన్ని క్షయ రహితంగా మార్చేందుకు శాశ్వత నివారణ చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి సత్యకుమార్ ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్‌లో 76,590 మంది టీబీ బాధితులు ఉన్నారని చెప్పిన మంత్రి, క్షయ వ్యాధి, మరణాల రేటును గణనీయంగా తగ్గించేందుకు శక్తి వంచన లేకుండా పని చేద్దామని అన్నారు. "ని-క్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్" విజయవంతానికి పూర్తి స్థాయిలో సహకరించాలని అధికారులకు సూచించారు.

"ని-క్షయ్ శివిర్: 100 డేస్ ఇంటెన్సివ్ క్యాంపెయిన్"లో భాగంగా, వైద్య, ఆరోగ్య శాఖ విజయనగరం జిల్లాలో పెద్ద సంఖ్యలో శిబిరాలు, విస్తృతంగా అవగాహన ప్రచారాలు నిర్వహిస్తుంది. క్షయ సోకేందుకు ఆస్కారం ఉన్నవారితో పాటు సాధారణ ప్రజలకు కూడా పరీక్షలు చేసి టీబీ కేసులు గుర్తిస్తుంది. మధుమేహం ఉండి 60 సంవత్సరాలు పైబడినవారికి, హెచ్ఐవీ రోగులకు, ధూమపానం, మద్యపానం అలవాటు ఉన్నవారికి, గతంలో టీబీ నిర్ధారణ అయినవారికి, వారి సన్నిహిత కుటుంబ సభ్యులకు, బీఎంఐ 18 కంటే తక్కువ ఉన్నవారికి టీబీ నిర్ధారణ పరీక్షలు చేస్తారు. వైద్య శిబిరాలు, ప్రచార కార్యక్రమాల నిర్వహణతో పాటు క్షయ నిర్ధారణ పరీక్షలు చేసేందుకు ప్రత్యేకంగా "ని-క్షయ్ వాహన్"లు ఏర్పాటు చేశారు. అక్కడికక్కడే ఛాతీ ఎక్స్‌రే తీయడానికి "ని-క్షయ్ వాహన్"లో పోర్టబుల్ ఎక్స్‌రే మెషీన్ ఉంటుంది. నాట్ టెస్టింగ్ కోసం కూడా "ని-క్షయ్ వాహన్"లో ఏర్పాట్లు ఉంటాయి. "ని-క్షయ్ శివిర్" విజయవంతానికి అన్ని ప్రభుత్వ శాఖలు, పరిశ్రమలు, పౌర సంఘాలు, ప్రైవేట్ ఆసుపత్రులు సహకరిస్తాయి, భాగస్వామ్యం తీసుకుంటాయి.

# మీరే న్యాయం చేయాలి...

## భూ కబ్జాలపై గ్రీవెన్స్‌లో బాధితుల ఫిర్యాదు

### అర్జీలు స్వీకరించిన కార్పొరేషన్ల చైర్మన్లు రాజన్, వీరంకి

### పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశాలు



మంగళగిరి(చైతన్యరథం): ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం టీడీపీ కేంద్ర కార్యలయంలో వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ సీఆర్ రాజన్, గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి అర్జీలు స్వీకరించారు. ఎక్కువగా గత ప్రభుత్వంలో భూ కబ్జాలపైనే ఫిర్యాదులు రాగా ఆయా శాఖల అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.

- తమకు గతంలో ప్రభుత్వం ఇచ్చిన భూమికి దొంగ పట్టాలు సృష్టించి కబ్జాదారులు భూమిని కొట్టేయాలని చూస్తే కోర్టుకు వెళ్లగా తమకే అనుకూలంగా తీర్పు ఇచ్చిందని బాపట్ల జిల్లా చుండూరు మండల కేంద్రానికి చెందిన గంగవరపు వెంకటేశ్వరరావు తెలిపారు. అయినా కబ్జాదారులు వైసీపీ నేతలను అడ్డు పెట్టుకుని స్థలాన్ని ఖాళీ చేయడం లేదని వాపోయాడు.

- తమకు ప్రభుత్వం నల్లమడ మండలం వెళమమద్ది గ్రామంలో 1986లో 7.96 ఎకరాలకు డీ పట్టా ఇవ్వగా సాగు చేసుకుంటున్నామని.. అనారోగ్య కారణంగా సొంత ఊరికి వెళితే తమ భూమిని అదే ఊరికి చెందిన వారు కబ్జా చేశారని అనంతపురం జిల్లా బుక్కపట్నం మండలం చుక్కవారిపల్లె గ్రామానికి చెందిన సీఎన్ హరినాథ్‌రెడ్డి, పి.ఓబిరెడ్డి ఫిర్యాదు చేశారు. తమకు ప్రభుత్వం ఇచ్చిన భూమిని అప్పగించాలని విజ్ఞప్తి చేశారు.

- ఒంటరి మహిళనైన తన ఇంటి ముందు స్థలాన్ని ఓ ఏతః కబ్జా చేసి తాను తోలించుకున్న మట్టిని ట్రాక్టర్లు పెట్టి తీసుకెళ్లాడని అన్నమయ్య జిల్లా మొలకలచెరువు మండల కేంద్రంలోని నల్లగట్టు వీధిలో నివాసం ఉంటున్న షేక్ వహీద్ ఫిర్యాదు చేశారు. తన ఇంటికి దారి లేకుండా అడ్డంగా గోడ కడుతున్నాడని.. అతనిపై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని ఆవేదన వ్యక్తం చేసింది.

- సత్యసాయి జిల్లా సోమందేపల్లి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన కాపు అప్పిరెడ్డి సమస్యను వివరిస్తూ తనకు నడింపల్లి గ్రామంలో 30 సంవత్సరాల పైగా హక్కుగా ఉన్న భూమిని నరసింహులు అనే వ్యక్తి కబ్జా చేశారని ఫిర్యాదు చేశాడు. దీనిపై పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోలేదని న్యాయం చేయాలని విన్నవిం చుకున్నాడు.

- బాపట్ల జిల్లా కొల్లూరు మండలం మొసలిపాడు గ్రామానికి చెందిన పలువురు రైతులు సమస్యను వివరిస్తూ తమ గ్రామంలోని నేలకుంట చెరువులో అధికారుల అను మతి లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు సాగిస్తున్నారని ఫిర్యాదు చేశారు. దాదాపు 42 అడుగులు లోతు పెట్టి మట్టిని తవ్వి అమ్ముకున్న సర్పంచ్‌పై తగిన చర్యలు తీసుకో వాలని కోరారు.

- తాను కిడ్నీల సమస్యతో బాధపడుతూ ఎటువంటి పని చేసుకోలేకపోతున్నానని.. తనకు ప్రభుత్వం నుంచి సాయం అందించాలని ప్రకాశం జిల్లా దర్శి మండలం అబ్బా యిపాలెం గ్రామానికి చెందిన గొల్ల యోగిరాజు విజ్ఞప్తి చేశాడు.

## ఐ-టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మల సత్య మృతికి సీఎం చంద్రబాబు సంతాపం

అమరావతి (చైతన్యరథం): ఐ-టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, పార్టీ వీరాభిమాని తుమ్మల సత్య మృతికి సీఎం చంద్రబాబు సంతాపం తెలిపారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించడంపై విచారం వ్యక్తం చేశారు. విజయవాడ తూర్పు నియోజకవర్గానికి చెందిన సత్య పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనేవారన్నారు. సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండేవారన్నారు. సత్య కుటుంబ సభ్యులకు సీఎం చంద్రబాబు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# జగనన్న ఇళ్ల పట్టాల పథకంలో దోపిడీ



యం.దారు నాయక్
టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు

మంగళగిరి(చైతన్యరథం): గత వైకాపా పాలనలో ఇళ్ల స్థలాల పేరుతో జరిగిన అక్రమాలు అన్నీ ఇన్నీ కావు,అక్కరకు రాని భూములను అడ్డగోలు ధరలకు కొనుగోలు చేసి.. వైకాపా పార్టీ నేతలకు కోట్లు రూపాయిల దోచి పెట్టారు. ఎకరం పది లక్షలు కూడా పలకని భూములను ఐదారు కోట్లకు కొన్నారు. వైసీపీ కార్యకర్తలు, నేతల బినామీల పేరుతో భారీగా ఇళ్ల పట్టాలు కేటాయించారు. మళ్లీ జగనే వచ్చి ఉంటే.. వారంతా దర్జాగా పట్టాలు తీసుకుని ఉండేవారు. కానీ... టీడీపీ కూటమి ప్రభుత్వం రావటంతో గప్చుప్ గా ఉండిపోయారు. 28 లక్షల మంది పేదలకు పట్టాలు ఇచ్చామని గత వైకాపా ప్రభుత్వం చాలా ఘనంగా చెప్పింది. వాటికి సంబంధించిన బిల్లులు కూడా సెటిల్ చేసింది. కానీ... ఈ నాటి వరకు 9.2 లక్షల మంది ప్రభుత్వం వద్దకు వచ్చి తమకు కేటాయించిన కన్వేయెన్స్ డీడ్లు తీసుకోలేదు. అందులో ఎక్కువ మంది వైసీపీ నేతల అనుచరులు, వారి సొంత మనుషులే ఉన్నరు. ఇప్పుడు వారు పట్టాలు పుచ్చుకుంటే గుట్టు రట్టవుతుందని, నిమ్మకు నీరత్తినట్లు ఉండిపోయారు. 2019-2024 కాలంలో జగన్ సర్కారు పేదలకోసం 32 వేల ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఇందుకోసం 24వేల కోట్ల రూపాయల వ్యయం చేసింది. ఇంత ఖర్చుపెట్టి పేదలకు సగటున సెంటు స్థలమే ఇంటికోసం ఇచ్చింది అందులోనూ అనర్హులు, వైసీపీ నేతలు, బినామీలకు పట్టాలు ఇచ్చేతారు.జగనన్న కాలనీ పనుల్లో అది ,అంతమూ రెండు అరచకమే అని యం .దారు నాయక్ టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ధ్వజమెత్తారు.

# రూ.5 కోట్ల స్కాంకు పాల్పడిన మాజీ ఎంపీ భరత్

- గౌతమీ సూపర్ బజార్ భూమిని అక్రమంగా అన్యాక్రాంతం చేశారు
- భరత్ కు ఎంతపెద్ద సూట్ కేస్ అందిందో
- సహకారశాఖ మంత్రి అచ్చెన్నాయుడికి ఫిర్యాదు చేశాం
- మంత్రి ముక్కున వేలేసుకున్నారు
- విచారణ తర్వాత బాధ్యులు జైలుకే
- త్వరలో 25 శాతం కమీషన్లు బయటకు వస్తాయి
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమండ్రి గౌతమీ సూపర్ బజార్‌లో మాజీ ఎంపీ మార్గాని భరత్ భారీ కుంభ కోణం చేశారని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) ఆరోపించారు. నగరం నడిబొడ్డున ఉన్న గౌతమీ కోపరేటివ్ సూపర్ బజార్‌కు చెందిన 5 కోట్ల రూపాయల ఆస్తిని అక్రమంగా భరత్ అన్యాక్రాంతం చేసేశారని ఆరోపించారు. తిలక్ రోడ్డులోని తన కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా అధికార మదంతో వైసీపీ నేతలు ఎన్నో అక్రమాలు చేశారని ఆరోపించారు. మాజీ ఎంపీ మార్గాని భరత్ చేసిన అక్రమాలు బయటకు వస్తున్నాయన్నారు. నగరం నడిబొడ్డున పశువుల ఆసుపత్రి ఎదురుగా ఉన్న గౌతమి సూపర్ బజార్ భూమిని అక్రమంగా భరత్ అన్యాక్రాంతం చేసేశారని ధ్వజమెత్తారు. 11 సంవత్సరాల లీజు అగ్రిమెంటును ముడుపులు తీసుకుని 33 సంవత్సరాల సబ్ లీజుకు మార్చేశారన్నారు. భారతదేశంలో ఇటువంటి మోసం ఎక్కడా జరిగిఉండదన్నారు. అగ్రిమెంటు చేసుకున్న వ్యక్తి ఎంత పెద్ద సూట్ కేస్ భరత్‌కు అందించాడో మరి అడ్డదిడ్డంగా లీజును మార్చేశారన్నారు. టీడీపీ నాయకులను కూడా ప్రలోభాలకు గురి చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. లీజు విషయంలో మాట వినడం లేదని గౌతమి సూపర్ బజారు కార్యవర్గాన్ని సైతం రద్దు చేసి అక్రమాలకు తెగబడ్డారన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులపై కూడా చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హెచ్చరించారు. ఐదు సంవత్సరాల వైయస్ఆర్ సీపీ పాలనలో అనేక స్కాంలు చేసారని, మాజీ ముఖ్యమంత్రి జగన్, ఆ పార్టీ ప్రతినిధులు అధికారుల అండదండలతో అవినీతికి పాల్పడ్డారని విరుచుకుపడ్డారు. రూ.5 కోట్ల విలువ చేసే ఆస్తి కట్ట బెట్టే విషయంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ ఏవిధంగా అవకతవకలకు పాల్పడ్డారో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వివరించారు. 2022 సంవత్సరంలో 11 సంవత్సరాలకు ఒక వ్యక్తికి అగ్రిమెంట్ చేసుకోగా రూ.52 వేలు అద్దె, 12 నెలలు అడ్వాన్స్ చెల్లించారని, కాని అద్దె కట్టడం లేదని ఇర్రెగ్యులర్ చేసేసారన్నారు. అలాంటప్పుడు కొత్త అగ్రిమెంటు చేసుకోవాలి కాని 11 సంవత్సరాలు లీజ్‌ని 33 సంవత్సరాలు సబ్ లీజ్ ఇచ్చారన్నారు. సొంత స్వలాభం కోసం మాట వినడంలేదని కార్యవర్గాన్ని రద్దుచేసేశారని దీనికి అధికారులు గుడ్డిగా ఆదేశాలు జారీచేశారని మండిపడ్డారు. ఈ స్కాంపై రాష్ట్ర సహకారశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి ఫిర్యాదు లిఖితపూర్వకంగా చేశామన్నారు. ఈ స్కాం గురించి విని మంత్రి ఆశ్చర్య పోయారన్నారు. అప్పటికప్పుడు విచారణకు ఆదేశించారని తెలిపారు. తప్పుచేసిన వారికి శిక్ష తప్పదని హెచ్చరించారు. గతంలో నగరంలో జరిగిన పనుల్లోను, పార్కుల్లోను అవినీతిపై విచారణ జరుగుతుందని, 25 శాతం కమీషన్లపై బయటకు తీస్తామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. ఏదో రూపంలో అడ్డగోలుగా సంపాదించాలన్నదే వైయస్ఆర్ సీపీ నేతల లక్ష్యంగా పాలన సాగించారన్నారు. నాయకుడు అంటే రక్షకుడిగా ఉండాలితప్ప వైయస్ఆర్ సీపీ నాయకుల మాదిరి భక్షకులుగా కాదన్నారు. అధికారులను హెచ్చరిస్తున్నామన్నారు. తప్పు చేసిన వారు అందరూ శిక్ష ఎదుర్కోవాల్సిందేనన్నారు. ఇంకా ఎన్నో అవినీతి అంశాలు బయటకు వస్తాయన్నారు. తప్పకుండా వైయస్ఆర్సీపీ నాయకులు చేసిన అవినీతి ఒక్కొక్కటి బయటకు వస్తాయన్నారు. కూటమిలోని సీఎం చంద్రబాబు నాయుడు ఒక జిల్లా వెళితే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మరో జిల్లాకు మంత్రి నారా లోకేష్ వైజాగ్ ఇలా ప్రతి ఒక్కరూ తిరుగుతున్నారని తెలిపారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా తమ ప్రభుత్వం పేరెంట్స్ టీచర్స్ స్టూడెంట్స్ మీట్ ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. దీని వల్ల విద్యార్థులకు విద్యారంగానికి మేలు జరుగుతుందన్నారు. టిడ్కో గృహాలు లబ్ధిదారులకు దగ్గరలో కేటాయించాలని దీనిపై తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. జగన్ బయటకు రావాలన్నదే తమ కోరిక అన్నారు. అలాగే అసెంబ్లీకి కూడా రావాలని సూచించారు. విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ రాజమండ్రి ఇంచార్జ్ అత్తి సత్యనారాయణ, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు మజ్జి రాంబాబు, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్కా దేవివరప్రసాద్, కార్యనిర్వాహక కార్యదర్శి కిలపర్తి శ్రీను, బీజేపీ నాయకులు బూరా రామచంద్రరావు, టీడీపీ 35వ డివిజన్ ఇంచార్జ్ కరగాని వేణు, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ కార్యనిర్వాహక కార్యదర్శి బంగారు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన విద్య, ఉన్నత ప్రమాణాలే ప్రభుత్వ లక్ష్యం

- మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశాలతో పండుగ వాతావరణం
- రావులపాలెం ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్యే సత్యానందరావు

రావులపాలెం, (చైతన్యరథం): నాణ్యమైన విద్య,ఉన్నత ప్రమాణాలే మన ప్రభుత్వ లక్ష్యం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం ఎస్‌విఎస్ జిల్లా పరిషత్ బాలికల,బాలుర ఉన్నత పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్,టీచర్స్ సమావేశానికి సత్యానందరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశాలతో అన్ని పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొందన్నారు. ఎడ్యుకేట్,ఎంగేజ్, ఎంపవర్ లక్ష్యాలతో దేశంలోనే తొలిసారి ఈ సమావేశాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశాలతో విద్యార్థుల తల్లి తండ్రులు సూచనలు, సలహాలతో విద్యార్థులకు అవసరమైన విధంగా చర్యలు తీసుకుంటామని , తద్వారా విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలను మరింత మెరుగు పరిచేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకునేందుకే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని మంత్రి లోకేష్ తెలిపారన్నారు.ఇందు కోసం అవసరమైన నిధులను విడుదల చేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ఈ సమావేశంలో తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు ఇచ్చిన సలహాలను, సూచనలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని సత్యానందరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,గుత్తుల పట్టాభిరామయ్య,నందం సత్యనారాయణ,కోట సోమేశ్, గొలుగురి వెంకటరెడ్డి, కూడుపూడి శ్రీనివాస్, ఉక్కుంపూడి వెంకట స్వామి, అయినవిల్లి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- ఎన్నడూ లేని విధంగా రూ.150 కోట్ల నిధులు
- అప్పారావు కాలనీ అభివృద్ధికి రూ.50 లక్షలు
- గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి

నూజివీడు (చైతన్యరథం): నూజివీడు ఎమ్.ఆర్.అప్పారావు కాలనీలో క్రిష్టియన్ కమ్యూనిటీ హాలుకు శనివారం గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల మంత్రి కొలుసు పార్థసారథి శంకుస్థాపన చేశారు. అనంతరం సభలో మాట్లాడుతూ మునుపెన్న డూ లేని విధంగా క్రైస్తవుల అభివృద్ధి, సంక్షేమానికి రూ.150 కోట్లు, ఎమ్.ఆర్.అప్పారా వు కాలనీ అభివృద్ధికి రూ.50 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. జెరుసలేం యాత్రకు, విదేశీ విద్య అభ్యసించడానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించిందని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గతంలో 255 ప్రార్థనా మందిరాలకు బడ్జెట్ కేటాయించిన ప్రభుత్వం టీడీపీ అన్నారు. గతంలో క్రైస్తవ సోదరులకు సంక్షేమ ఫలాలు అందజేసిన



ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రభు ఆశీస్సులతో పట్టణ ప్రజలు ఆయురా రోగ్యాలతో సుఖ సంతోషాలతో జీవించాలని ప్రార్థించినట్లు చెప్పారు. వచ్చే ఏడాది భవనాన్ని నిర్మించే బాధ్యత తీసుకుంటానని తెలిపారు.

# శంఖవరంలో మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్

- ఆకట్టుకున్న సంస్కృతిక కార్యక్రమాలు..
- కోలాటం లో చిందేసిన విద్యార్థుల తల్లిదండ్రులు..
- విద్యార్థుల తల్లుల చేతులకు మెహందీ అలంకరణ..

శంఖవరం, చైతన్యరథం: కాకినాడ జిల్లా ప్రతిపాదు నియోజకవర్గ శంఖవరం మండలంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్) ఘనంగా నిర్వహించారు. స్థానిక ఏపీ మోడల్ స్కూల్ నందు ప్రిన్సిపాల్ కె. కృష్ణవేణి ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్) ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యమానికి సుమారు 335 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థుల విద్యా ప్రగతి గురించి చర్చించడమే కాకుండా సంస్కృతిక కార్యక్రమాలలో ఆటల పోటీలలో పాల్గొని బహుమతులు గెలుచుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి తల్లిదండ్రులు భుజించి, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఆనందంగా గడిపారు. బ్యూటీ వొకేషనల్ లో విద్యార్థులు గోరింటాకు(మెహేంది) తో విద్యార్థుల తల్లులకు చేతులను చక్కగా అలంకరించారు. సుమారు 80 మంది విద్యార్థుల తల్లులు రంగవల్లి పోటీల్లో పాల్గొన్నారు. కోలాటం ప్రదర్శనాలలో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు పాల్గొని చిందేశారు. ఈ కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, ఏపీ డబ్ల్యూ ఆర్ ఎస్ అధికారులు సందర్శించారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు టి. భాస్కర లక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యా



యురాలు మాట్లాడుతూ, విద్యార్థుల యొక్క ప్రగతిని తెలియజేస్తూ వారి సర్వతో ముఖాభివృద్ధికి తల్లిదండ్రుల సలహాలు ,సూచనలు స్వీకరించడం జరిగిందని అన్నారు. అనంతరం తల్లులకు రంగవల్లుల పోటీలు, మగవారికి టగ్ ఆఫ్ వార్ పోటీలు నిర్వహించి అందులో విజేతలైన వారికి మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి సూరిశెట్టి వెంకటరమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు భాస్కర లక్ష్మి పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ ,సభ్యుల సమక్షంలో బహుమతి ప్రధానోత్సవం చేశారు. సైబర్ క్రైమ్ అనే అంశంపై ఉపాధ్యా యులు జగ్గారావు అవగాహన కల్పించారు. విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏపీ మోడల్ స్కూల్ విద్యా కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,సభ్యులు, ఏపీ మోడల్ స్కూల్ సిబ్బంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా అవసరం

**- నందిగామ టౌన్ పాఠశాలలో మెగా పేరెంట్స్-టీచర్స్ మీట్**

**- పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**

నందిగామ, (చైతన్యరథం):విద్యార్థులను ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దటం సమిష్టి బాధ్యత అని, విద్యార్థుల నడవడికపై తల్లిదండ్రులు ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని, విద్యార్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం కూడా నేర్పించాలని ప్రభుత్వ విప్ - శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా పేరెంట్స్-టీచర్స్ సమావేశం నందిగామ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా నందిగామ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ముందుగా ఏపీ రాష్ట్ర విద్యాశాఖ మంత్రివర్యులు నారా



లోకేష్ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్-శాసనసభ్యురాలుతంగిరాల సౌమ్య మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసి దానికి అనుగుణంగా వారిని ప్రోత్సహించాలన్నారు. ఇప్పుడు ఉన్నత స్థానాల్లో ఉన్న వారంతా ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారేనన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయులు అంకితభావంతో విద్యాబోధన చేయాలన్నారు. అప్పుడే సత్ఫలితాలు సాధిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యా ప్రమాణాల స్థాయి మెరుగు పరిచి మరింత నాణ్యమైన విద్య అందించేందుకు తీసుకోవలసిన అవసరమైన చర్యలను విద్యార్థుల తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చర్చించుకోడానికి పేరెంట్స్, టీచర్స్ సమావేశం' సరైన వేదికన్నారు. ఈ సమావేశాలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల స్థాయిని మెరుగుపరచడానికి ఎంతో దోహదపడతాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్ 2047 లక్ష్యంతో నవ్యాంధ్ర అభివృద్ధికి శ్రమిస్తున్నారని అన్నారు. అనంతరం విద్యార్థుల సమగ్ర ప్రగతిపై ఉపాధ్యాయులు, తల్లితండ్రులతో చర్చించారు. ఉపాధ్యాయుల పనితీరు, పాఠశాలలో మౌలిక సదుపాయాల కల్పనలపై చర్చించారు. 'మెగా పేరెంట్స్, టీచర్స్ సమావేశం ఒక పండుగ వాతావరణంలో ఆత్మీయ సమావేశంలా నిర్వహించారు. పాఠశాలలోని విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డుల స్థానంలో సమగ్ర విద్యా ప్రగతి పత్రాలు, ఆరోగ్య రికార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానికులు, గ్రామపెద్దలు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువు పిల్లలకు అందించే పెద్ద ఆస్తి

**- విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ, (చైతన్యరథం): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం లోని 23వ డివిజన్ సూర్యారావు పేట కర్ణాటక రామ్మోహన రావు మున్సిపల్ హై స్కూల్, సత్యనారాయణపురం ఏ.కే.టీ.పీ స్కూళ్లలో జరిగిన మెగా పేరెంట్స్, టీచర్స్ మీటింగ్‌లో ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొండా ఉమ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 45,094 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో మెగా పేరెంట్స్-టీచర్ మీటింగులు ఘనంగా జరుగుతున్నాయన్నారు. పిల్లలకు వారి తల్లిదండ్రులకు చదువు, కాలం విలువ వివరించి, పిల్లలకు మార్కులు తక్కువ వస్తే తిట్టవద్దని వారి మీద శ్రద్ధ పెట్టి ప్రోత్సహిస్తే ఉన్నత స్థాయికి చేరతారని తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలు బాగా చదువుకునేలా అటు టీచర్లు, ఇటు తల్లిదండ్రులు కూడా సహకరించాలన్నారు. అందుకోసమే తెలుగుదేశం ప్రభుత్వ పాఠశాలల్లో మొదటి సారి ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ప్రైవేట్ స్కూల్స్ కన్నా గవర్నమెంట్ విద్య అనేది నాణ్యతగా ఉంటుందన్నారు. గొప్ప గొప్ప చదువులు చదువుకున్న వారు అందరూ గవర్నమెంట్ స్కూల్స్ నుండి పైకి ఎదిగిన వారే అని నియోజకవర్గ శాసనసభ్యులుగా తాను కూడా ఒక గవర్నమెంట్ స్కూల్ లోనే చదివానని అన్నారు. ఇప్పటికే తెలుగుదేశం ప్రభుత్వం విద్యార్థులకు కావలసినటువంటి యూని ఫార్మ్,



స్కూల్ బ్యాగ్స్, పుస్తకాలు, మంచి ఆహ్లాదకరమైనటువంటి వాతావరణాన్ని ఏర్పాటు చేసిందన్నారు. ఏ విద్యార్థి చదువు తప్ప ఇంకొక ఆలోచన ఉండకూడదన్నారు. పిల్లలు చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రావీణ్యం సంపాదించి రాష్ట్రానికి, దేశానికి, తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకురావాలని నియోజకవర్గ శాసనసభ్యు లుగా ప్రభుత్వ పాఠశాలలకు కావలసినటువంటి పనైనా చేయడానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 23 వ డివిజన్ కార్పొరేటర్ నెలిబండ్ల బాలస్వామి, కర్ణాటక రామ్మోహన రావు, నాంచారయ్య, సుబ్రహ్మణ్యం, ఇంట 'రాజు, సురేష్, చింత దుర్గారావు, శ్రీనివాస్, గార్లపాటి విజయ్, తదితరులు పాల్గొన్నారు.



# రహదారులకు చంద్రోదయం

## చంద్రబాబు రాకతో రోడ్లకు మహర్దశ

**- బడ్జెట్‌లో రోడ్లు, భవనాలకు రూ.9,554 కోట్లు**

**- రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతు పనులు ప్రారంభం**

**- తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్లరమేష్**



అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు కావడంతో రోడ్లకు మహర్దశ పట్టిందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పాతర్ల రమేష్ పేర్కొన్నారు. మంగళగిరిలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైసీపీ హయాంలో రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయని అన్నారు. దీనితో వాహనదారులు నానా అవస్థలు పడ్డారన్నారు. ముఖ్యంగా ఆటో డ్రైవర్ల ఇబ్బందులు వర్ణనాతీతమన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో రోడ్లు చెరువుల్లా తయారయ్యాయన్నారు. రోడ్ల మరమ్మత్తుల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవ తీసుకుని బడ్జెట్‌లో రోడ్లు, భవనాలకు రూ.9,554 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా రోడ్ల మరమ్మతులు, కొత్త రోడ్లు వేయడం మొదలయిందని ఆయన చెప్పారు. 'గుంతలు లేని రోడ్ల కోసం మిషన్' పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా రూ.860 కోట్లతో రోడ్లను బాగుచేసే పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 54 వేల కిలోమీటర్ల రోడ్ల నెట్‌వర్క్‌లో 20 వేల నుంచి 30వేల కిలోమీటర్లకుపైగా రోడ్లు దెబ్బతిన్నాయని, వాటన్నిటినీ మరమ్మతు చేస్తారని ఆయన వివరించారు. ప్రజా రాజధాని అమరావతిపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఇక్కడ రూ.2,498 కోట్లతో ట్రంక్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యం కల్పించడమే ప్రధానంగా తమ ప్రభుత్వం భావిస్తోందని చెప్పారు. ఇందులో భాగంగా ఇటీవల అనకాపల్లి జిల్లా పెందుర్తి నియోజకవర్గం వెన్నెలపాలెంలో గుంతలు పూడ్చే కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా పాల్గొన్నారని ఆయన తెలిపారు. చంద్రబాబు స్వయంగా రోడ్డు రోలర్ నడిపి మరీ పనులు ప్రారంభించారని ఆయన చెప్పారు. దటీజ్ చంద్రబాబు అని రమేష్ కొనియాడారు.




నెహ్రూనగర్, చైతన్యరథం: బుచ్చయ్య తోటలోని నగర పాలక మున్సిపల్ హైస్కూల్ లో ప్రధాన ఉపాధ్యాయులు నరాల ప్రసాద్ అధ్యక్షతన శనివారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ జరిగింది. ముఖ్య అతిథులుగా గుంటూరు జిల్లా బీసీ టీడీపీ విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్, 55వ డివిజన్ అధ్యక్షులు మేకపోతుల

# పిల్లల భవిష్యత్తు కోసం బడివైపు ఒక అడుగు

సోమశేఖర్ పాల్గొన్నారు.

జిల్లా బీసీ టీడీపీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ వ్యక్తి జీవితాన్ని ప్రభావితం చేసి ఉన్నతంగా తీర్చిదిద్దగల వ్యక్తులు ఇద్దరనీ వారిలో మొదటిది జన్మనిచ్చిన తల్లిదండ్రులైతే రెండవది విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయులని అన్నారు. ఒక వ్యక్తి పరిపూర్ణ వ్యక్తిత్వంతో ఉన్నతంగా ఎదగాలంటే తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. ఒక వ్యక్తికి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు రెండు కళ్ళ లాంటివారని దీనిని బలంగా విశ్వసిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహిస్తోందని అన్నారు. విద్యార్థుల ప్రగతి అభివృద్ధిని ఈ సమావేశాల ద్వారా నేరుగా తల్లిదండ్రులకు తెలిపే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల ప్రగతికి ఉపయుక్తంగా నిలిచే సూచనలను సైతం తల్లిదండ్రులు అందించడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. ఈ పేరెంట్, టీచర్ మీటింగ్‌లో తల్లిదండ్రులను కూడా భాగం చేయడం స్వయంగా పాల్గొనడం వల్ల తమ చిన్నారులు విద్యాపరంగా సామాజికంగా ఏ స్థాయిలో ఉన్నారు అనేది తెలుసుకునే అవకాశం కలుగుతుందన్నారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించాలనే ఉన్నత ఆశయంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి, యువనాయకుడు నారా లోకేష్ పాఠశాల స్థాయి మంచి విద్యారంగాన్ని బలోపేతం చేసే దిశగా పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకంలో ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమంలో గొడుగు శంకర్, దాసరి రావణ్, ఉపాధ్యాయురాలు బ్రహ్మణి తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ హయాంలో విద్యావ్యవస్థ నిర్వీర్యం

**- మంత్రి లోకేష్ బాబు విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం**

**- విద్యార్థులకు చదువుతో పాటు ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ**

**- మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**

టంగుటూరు, చైతన్యరథం : వైసిపి హయాంలో విద్యావ్యవస్థను నిర్వీర్యం చేశారని, లోకేశ్ మంత్రిగా విద్యా శాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ప్రకాశం జిల్లా సింగరాయకొండ, కొండపిలలో శనివారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశాల్లో మంత్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపి అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ విద్యాశాఖా మంత్రిగా లోకేశ్ బాబు విద్యాశాఖలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారని, వైసిపి హయాంలో విద్యా



శాఖను నిర్వీర్యం చేశారన్నారు. విద్యార్థులకు మా ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని, ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెడుతున్నామని, విద్యకే కూటమి ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. పాఠశాల స్థాయిలో ఏవైనా సమస్యలుంటే ప్రధానో పాధ్యాయులు వెంటనే పైఅధికారులకు తెలియజేయాలన్నారు. ఉపాధ్యాయులను శిక్షించటం ప్రభుత్వ ఉద్దేశం కాదని, సమస్యలను గుర్తించి నాణ్య మైన విద్య,ఆరోగ్యం,వసతులు కల్పించటమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమ న్నారు. తల్లిదండ్రులు ప్రధానంగా చెబుతున్న సమస్య డ్రైనేజీ సమస్య, అలాగే ప్రహరీగోడ నిర్మించాలని, ఆటస్థలాన్ని చదును చేయాలని పాఠశాల నుండి విజ్ఞప్తి చేసిన ప్రతి సమస్యను త్వరలో పరిష్కరిస్తామన్నారు. హాస్టల్‌లో ప్రతి గదికి ఫ్యాను ఏర్పాటు చేస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, పలువురు అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో డ్రగ్స్‌కి వ్యతిరేకంగా అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ని మంత్రి స్వామి సందర్శించారు.

# హిందూ ముస్లింలు సోదర భావంతో మెలగాలి

**- ప్రశాంతంగా ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**- రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి**



రాయచోటి, చైతన్యరథం: రాయచోటి పట్టణంలో హిందూ ముస్లింలు సోదర భావంతో మెలిగి ఎటువంటి గొడవలకు చోటు ఇవ్వరాదని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో రాష్ట్ర మండిపల్లి, జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆధ్వర్యంలో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాయచోటి పట్టణంలో గత మూడు రోజుల నుంచి జరుగుతున్న గొడవలను దృష్టిలో ఉంచుకొని హిందూ ముస్లిం సోదరులతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో హిందూ ముస్లింలు ఒకరికొకరు సోదర భావంతో మెలగాలని ఎటువంటి కండిషన్లు లేకుండా నిబంధనల ప్రకారం నడుచుకోవాలని తెలిపారు. ప్రస్తుత సమాజ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రాబోయే రోజులలో ఎవరికి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు జిల్లా అధికార యంత్రాంగం తరపున గట్టి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

ఇందుకు సంబంధించి నాలుగైదు రోజుల తర్వాత రెండు వర్గాల మత పెద్దలను పిలిపించి మరొక పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ పీస్ కమిటీ సమావేశంలో ఇక నుంచి పట్టణంలో ఎటువంటి గొడవలకు తాగు లేకుండా శాశ్వత పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.

పట్టణంలో ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు సిసి కెమెరాలు, డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టడం జరిగిందన్నారు. పట్టణంలో ఎటువంటి చిన్న సమస్యలు కూడా తలెత్తకుండా ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఉండేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మధుసూదన్ రావు, ఆర్డీవో శ్రీనివాస్, తహసిల్దార్ పుల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వాసు బాబు, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పీటీఎం

**- ప్రక్రియ దేశంలోనే తొలిసారి**

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్**



కుప్పం, చైతన్యరథం: ప్రభుత్వ పాఠశాలల్లో పీటీఎం (పేరెంట్స్ టీచర్స్ మీట్) దేశంలోనే తొలిసారి తీసుకొచ్చినట్లు టిడిపి కుప్పం నియోజకవర్గ సమన్వయ కమిటీ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శనివారం స్థానిక బాలల ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటుచేసిన పిటిఎం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ పాల్గొని ప్రసంగించారు. ఎన్డీయే ప్రభు త్వంలో ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చారని అందులో భాగంగానే పిటిఎంను ప్రవేశపెట్టినట్లు చెప్పారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని నేడు రాష్ట్రానికి సీఎం అయ్యారన్నారు. చంద్రబాబు టెక్నాలజీని ఎలా ఉపయోగించుకుంటున్నారో, ఆయన్ని ఆదర్శంగా తీసుకొని ప్రతి ఉపాధ్యాయుడు టెక్నాలజీని ఉపయో గించుకుని విద్యను బోధించాలని సూచించారు. తమ పిల్లలు చదువుతున్న పాఠశాలకు వెళ్లి ఆ పాఠశాలలోని ఉపాధ్యాయు లను పాఠశాల ప్రాంగణాన్ని సందర్శించే ఒక గొప్ప అవకాశాన్ని తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి మున్సిపల్ అధ్యక్షుడు రాజ్ కుమార్, కౌన్సిలర్లు సోమశేఖర్, సురేష్, మైనార్టీ నేత జాకీర్, బిజెపి చిత్తూరు జిల్లా ప్రధాన కార్యదర్శి తులసి, నేతలు వేణు,ఎం.ఆర్ సురేష్, శివ, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

***బాలయ్య అగ్రహారం పాఠశాలలో....***

బాలయ్య అగ్రహారం పాఠశాలలలో జరిగిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణ, డివిజన్ ఇంచార్జ్ అదపా రత్నాకర్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులను గౌరవించండి - తల్లిదండ్రులను ప్రేమించండి



- **రేపటి భవిషత్తును శాసించేది నేటి బాలలే..**
- **తల్లి తండ్రులు పిల్లల కోసం కొంత సమయం కేటాయించాలి**
- **ప్రభుత్వ విద్యకు పూర్వ వైభవం తెచ్చే దిశగా కృషి చేస్తున్న మంత్రి లోకేష్‌కి ధన్యవాదాలు**
- **ప్రతిభావంతులైన విద్యార్థులకు విపిఆర్ ఫౌండేషన్ అండగా వుంటుంది**
- **కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**

కోవూరు, చైతన్యరథం: మెగా టీచర్ - పేరెంట్స్ మీట్లో ముఖ్య అతిథిగా పాల్గొనేందుకై కోవూరు జిల్లా పరిషత్ బాలికల పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి ఉపాధ్యాయులు, విద్యార్థినుల తల్లిదండ్రులు, విద్యార్థినులు ఘన స్వాగతం పలికారు. పుష్ప గుచ్ఛాలతో సత్కరించి అభిమానం చాటుకున్నారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశం సందర్భంగా విద్యార్థినుల సందేశాత్మక గీతాలాపన, సాంస్కృతిక ప్రదర్శనలు సభికులను అలరించాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలను ఉత్తమ భావి పౌరులుగా తీర్చిదిద్దడే బాధ్యత ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రులపై కూడా వుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలలో విద్యా ప్రమాణాలు మెరుగు పరచడమే ఈ మెగా టీచర్ - పేరెంట్ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమన్నారు. నిపుణుల సూచనలు సలహాలతో ప్రభుత్వ విద్యా రంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా రాష్ట్ర విద్యాశాఖా మంత్రి కృషి చేస్తున్నారని మంత్రి నారా లోకేష్‌ని అభినందించారు. రేపటి ఆశతో ముందుకెళ్లడమే జీవనమని ఎటువంటి సమస్యలనైనా ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవడమే జీవితమని ఆమె విద్యార్థినులకు హితోపదేశం చేశారు.

ప్రతి విద్యార్థినిని సొంత బిడ్డలా ఆదరించించి నైతిక విలువతో కూడిన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు ఏం బోధిస్తున్నారు పిల్లలు ఏం చదువుతున్నారు అన్న విషయాలపై తల్లిదండ్రులు దృష్టి సారించాలని కోరారు. కోవూరు బాలికల పాఠశాలలో విద్యనభ్యసించి ప్రస్తుతం కొడవలూరు మండల గ్రామీణ నీటి సరఫరా సంస్థలో అసిస్టెంట్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న హరితను ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదవాలని విద్యార్థినులను కోరారు. ఇదే పాఠశాలలో గత సంవత్సరం చెవిటి, మూగ అయిన సమీరా అనే విద్యార్థిని 10 తరగతిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించడం వెనుక ఆమె తల్లి హసీనా కృషి గురించి తెలుసుకున్న ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి సమీరా ఆమె తల్లిని సన్మానించారు. వైకల్యాన్ని జయించి చదువులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సమీరా ఉన్నత విద్యా ఖర్చులను విపిఆర్ ఫౌండేషన్ భరిస్తుందని సభా ముఖంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్ డి ఓ అనూష, కోవూరు సర్పంచ్ విజయ, లేగుంటపాడు సర్పంచ్ జెట్టి రాజగోపాల్ రెడ్డి, జెడ్ పిటిసి శ్రీలత, ఎంపిపి పార్వతి, ఎంపిడిఓ శ్రీహరిరెడ్డి, తహసీల్దార్ నిత్యానంద బాబా, ఎంఇఓ రహీం, హెచ్ ఎం ఝాన్సీ లక్ష్మి, కోవూరు మండల టిడిపి అధ్యక్షులు ఇంతా మల్లారెడ్డి, టిడిపి జిల్లా కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర్లు రెడ్డి, పాఠశాల స్థల దాతలు పచ్చిపాల రామకృష్ణారెడ్డి, పచ్చిపాల మల్లికార్జున రెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలం

**- తల్లిదండ్రులు, గురువుల కృషితోనే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు**

**- సొంత నిధులతో ఉచితంగా బ్యాగులు పంపిణీ చేపడతాను**

**- కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి**

కావలి, చైతన్యరథం: విద్యతోనే ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని, ఇష్టంగా చదివి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి విద్యార్థులకు తెలిపారు. శనివారం ఆయన కావలి మున్సిపాలిటీ పరిధిలోని ముసునూరు జిల్లా పరిషత్ పాఠశాలలో, కావలి రూరల్ మండలంలోని బాలికల గురుకుల పాఠశాలలో, బోగోలు మండలం కప్పురాల తిప్పలోని గురుకుల పాఠశాలలో జరిగిన మెగా పేరెంట్ - టీచర్ మీటింగ్‌లో పాల్గొన్నారు. పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లిదండ్రులు, గురువుల కృషితోనే విద్యార్థులకు బంగారు



భవిష్యత్తు సాధ్యమవుతుందని తెలిపారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి మంచి స్పందన ఉందని అన్నారు. ఉపాధ్యాయులను తల్లిదండ్రులను అనుసంధానం చేయడమే మంత్రి లోకేష్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సమావేశాల వల్ల విద్యార్థుల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అవుతాయని తెలిపారు. పిల్లలు కష్టపడి చదువుకుని ఎవరి కాళ్ల మీద వారు నిలబడి జీవితంలో పైకి రావాలన్నారు. పాఠశాలలో విద్యలో ఉత్తమ ప్రదర్శన చూపి రాష్ట్ర స్థాయిలో మంచి గుర్తింపు సాధించి కావలి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ సమన్వయంతో ప్రజా ప్రతినిధుల సహకారంతో పాఠశాలను అభివృద్ధి పథంలో నడపాలన్నారు. పాఠశాలలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి డిఎస్పి పి. శ్రీధర్, టీడీపీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, కావలి రూరల్ మండలాధ్యక్షులు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, బోగోలు మండల అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి సుధీర్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా బీసీ భవన్‌ల నిర్మాణం



- రాష్ట్ర బీసీ సంక్షేమ మంత్రి సవిత
- భగీరథ కల్యాణ మండపం భూమి పూజలో పాల్గొన్న మంత్రి
- కల్యాణ మండపానికి సొంతంగా రూ.5 లక్షలు అందజేస్తా
- సోమందేపల్లిలో అభివృద్ధి పనులు చేపట్టి రుణం తీర్చుకుంటా..
- బీసీ యువతను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దుతాం
- ఉపాధి కల్పనకు భారీగా బీసీ రుణాలు : మంత్రి సవిత



పెనుకొండ/సోమందేపల్లి (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్లు నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖమంత్రి ఎస్.సవిత తెలిపారు. బీసీ యువతకు ఆర్థిక దన్ను కలిగేలా స్వయం ఉపాధి పథకాలు అందజేయనున్నట్లు తెలిపారు. సోమందేపల్లి మండలం కేంద్రంలో రూ.80 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో నిర్మించనున్న భగీరథ కల్యాణ మండపం భూమి పూజా కార్యక్రమంలో ఎంపీ బీకే పార్థసారథితో కలిసి మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సోమందేపల్లిలో అభివృద్ధి పనుల నిమిత్తం పెద్ద ఎత్తున నిధులు వెచ్చిస్తున్నామన్నారు. సోమందేపల్లి మండలంలో రూ.5 కోట్లకు పైగా నిధులతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో 1.40 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణం ప్రారంభించామని, త్వరలో రోడ్లు వినియోగంలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. సోమందేపల్లిలో నాలుగు బోర్లు ఏర్పాటు చేసి తాగునీటి సమస్య పరిష్కరించామన్నారు. హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ ద్వారా పైప్ లైన్లు నిర్మించి 300 ఎకరాలకు సాగునీరు అందించామని తెలిపారు. ప్రస్తుతం సోమందేపల్లి రైతులు ఆ నీటితో పంటలు సాగు చేస్తున్నారని తెలిపారు. త్వరలో సోమందేపల్లిలో జూనియర్ కళాశాలతో పాటు ఐటీఐ కూడా నిర్మించనున్నామని, వచ్చే ఏడాది నుంచి ఐటీఐ తరగతులు ప్రారంభం కానున్నాయన్నారు. గడిచిన ఎన్నికల్లో తన విజయంలో సోమందేపల్లి వాసులు అండగా నిలిచారన్నారు. తన తండ్రిలాగే తనను కూడా ఆదరిస్తున్న భగరీథ సోదరులకు మంత్రి ధన్యవాదాలు తెలిపారు. సోమందేపల్లి రుణం తీర్చుకునేలా అభివృద్ధి పనులు చేపడుతానన్నారు. త్వరలో మరిన్ని రహదారుల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. ముఖ్యంగా భగీరథుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. భగీరథ కల్యాణ మండపం నిర్మాణానికి సొంతంగా రూ.5 లక్షలను అందించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు.

**బీసీల ద్రోహి జగన్**

నా ఎస్సీలు, నా ఎస్టీలు, నా బీసీలు అంటూ కబుర్లు చెప్పిన జగన్ రెడ్డి అన్ని వర్గాల మాదిరిగా బీసీలనూ మోసం చేశారని మంత్రి సవిత మండిపడ్డారు. చంద్రబాబు మంజూరు చేసిన నిధులను వెచ్చించకుండా 70-80 శాతం మేర నిర్మాణాలు పూర్తయిన బీసీ భవన్లను అసంపూర్తి నిలిపేశారన్నారు. బీసీలు బాగుపడడం రంగు రెడ్డి జగన్ కు ఇష్టంలేదని, ఆయన బీసీ ద్రోహి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీలు అంటేనే టీడీపీ...టీడీపీ అంటేనే బీసీలని, వెనుకబడిన తరగతుల అభ్యున్నతికి అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారని మంత్రి గుర్తు చేశారు. టీడీపీతోనే బీసీలు రాజ్యాధికారంలో భాగస్వామ్యులు కాగలిగారన్నారు. ఎన్టీఆర్, సీఎం చంద్రబాబు వల్లే తనలాంటి వారెందరో సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పీటీసీలుగా, ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా బాధ్యతలు చేపట్టి ప్రజా సేవలో ఉంటున్నామన్నారు. బీసీలను సామాజికంగా, రాజకీయంగా గుర్తింపు తీసుకొచ్చిన టీడీపీ.. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు సాగుతోందన్నారు. అధికారంలోకి వచ్చిన 5 నెలల కాలంలోనే సీఎం చంద్రబాబు బీసీల అభ్యున్నతికి ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నారన్నారు. ముఖ్యంగా ప్రతి ఇంటి నుంచి ఒక వ్యాపార వేత్తను తయారు చేయాలన్న లక్ష్యంలో భాగంగా బీసీ యువతతో వ్యాపారాలు ప్రారంభించ డానికి ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ఇందులో భాగంగా బీసీ యువతకు ఉపాధి కల్పించడానికి స్వయం ఉపాధి రుణాలు అందజేయను న్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భగీరథ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## తిరుమలకు మహాపాదయాత్ర

**ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి**

హిందూపురం(చైతన్యరథం): మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుండుమల తిప్పేస్వామి శనివారం పేట వెంకటరమణ స్వామి దేవస్థానం దగ్గర జెండా ఊపి తిరుమలకు మహాపాదయాత్రను ప్రారంభించారు. హిందూపురానికి చెందిన 350 మందితో కూడిన పాదయాత్ర బృందం 300 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహిస్తోంది. ఈనెల 14న తిరుమలకు పాదయాత్ర బృందం చేరుకోనుంది. ఈ కార్యక్రమంలో పాదయాత్ర బృందం అధ్యక్షుడు భాస్కర్ బాచి సుబ్రహ్మణ్యం, కృష్ణారెడ్డి, హిందూపురం ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తిగత సహాయకుడు బాలాజీ, రాష్ట్ర వాల్మీకి సంఘం డైరెక్టర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా..

### ఎంపీ బీకే పార్థసారథి.. బీసీల పక్షపాతి టీడీపీ



పెనుగొండ (చైతన్యరథం): సోమందేపల్లి మండలం కేంద్రంలోని ఉప్పం సగర కులస్తుల అభ్యర్థన మేరకు హిందూపురం పార్లమెంట్ సభ్యుల నిధుల నుండి కోటి రూపాయలు మంజూరు చేయడంతో, శనివారం శ్రీ భగీరథ కళ్యాణమండపం నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ముఖ్య అతిథిగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి , చేనేత, సంక్షేమజౌళి శాఖ మంత్రి సవిత హాజరయ్యారు, అనంతరం పార్లమెంట్ సభ్యులుపార్థసారథి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ ఎప్పటికీ బీసీల పక్షపాతి, ఎన్నికలకు ముందు మాట ఇచ్చాను. ఇప్పుడు భూమి పూజతో మాట నిలబెట్టుకున్నాను. ఇవే కాదు ఇటీవలే పరిగి మండలంలో, బోయ కులస్తుల కోసం 80 లక్షల రూపాయలు కేటాయించామన్నారు. భూమి పూజ కూడాచేసామన్నారు. వడ్డెరల కోసం కూడా 80 లక్షలతో కమ్యూనిటీ భవనం నిర్మిసామని, గోరంట్ల మండలంలో, యాదవుల సంక్షేమం కోసం, 80 లక్షల రూపాయలతో వారికి కూడా కమ్యూనిటీ భవనం నిర్మిస్తామని చెప్పారు. అంతేకాదు భవిష్యత్తులో మరిన్ని నిధులు తీసుకువచ్చి హిందూపురం పార్లమెంటును అభివృద్ధి చేస్తామని అన్నారు, బీసీల అభ్యున్నతి కోసం పనిచేస్తాం అన్నారు భగీరథ కళ్యాణ మండపానికి నిధులు కేటాయించి నందుకు ఎంపీని గజమాలతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమా నికి, ఉప్పర, సగర కులస్తులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు,తరలివచ్చారు.

## అమ్మ చదివిన పాఠశాలలో

### ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



ఆళ్లగడ్డ (చైతన్యరథం): రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న పేరెంట్స్, టీచర్స్ మీట్‌లో భాగంగా ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పలు పాఠశాలల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు అఖిలప్రియ హాజరయ్యారు. ఇందులో భాగంగా ఆళ్లగడ్డ పట్టణంలోని ఓ హైస్కూలుకు ఆమె పని గట్టుకుని వెళ్లారు. ఆ పాఠశాలలో ఆమె తల్లి శోభానాగిరెడ్డి చదువుకున్నారు. అదేమాట అక్కడ విద్యార్థులకు చెప్పి ఉద్విగ్నభరితమయ్యారు. తన తల్లి చదివిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరినీ తన తల్లికి ప్రతిరూపాలుగా చూస్తానని ఆ రూపంగా పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్, ఐటీ మినిస్టర్ నారా లోకేష్ అన్న ఆదేశాల మేరకు తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశంకు ముఖ్య అతిథిగా ఆళ్లగడ్డ పట్టణంలోని గర్ల్స్ హై స్కూల్, దాగలమర్రి పట్టణంలోని కస్తూర్బా స్కూల్లో జరిగిన కార్యక్రమాలకు హాజరై పిల్లలతో మాట్లాడారు, సూచనలు ఇచ్చారు. ముఖ్యంగా ఆళ్లగడ్డ పట్టణంలోని గర్ల్స్ హైస్కూల్ కు ఎందుకు రావాల్సింది వచ్చిందో వివరించారు. గతంలో తన తల్లి శోభానాగిరెడ్డి ఈ గర్ల్స్ హై స్కూల్ లోనే చదువుకున్నారన్నారు. కార్యక్రమంలో మాట్లాడుతూచాలామంది పిల్లలు డ్రగ్స్ వలలో పడి మంచి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులకు తాను చెప్పేది ఒక్కటేనని మన ఆడపిల్లలు స్కూలుకు ఎలా వెళ్తున్నారు.. ఎలా వస్తున్నారు.. అని పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు. గత కొద్దిరోజుల కిందట చాగలమర్రి పట్టణంలోని ఒక ప్రైవేట్ స్కూల్లో ఐదు సంవత్సరాల బాలికపై అఘాయిత్యానికి పాల్పడిన విషయం అందరికీ తెలిసిందే అందులోను అదే స్కూల్ కు సంబంధించిన 10వ తరగతి పిల్లలు దాడికి పాల్పడడం చాలా ఘోరం అన్నారు. ఆ పిల్లలను జైలుకు పంపించామని చెప్పారు. పిల్లలకు సెల్ ఫోన్ ఇవ్వకుండా చూసుకోవాలన్నారు. వారు ఎలా ఉన్నారు వారి భవిష్యత్తు ఎలా అని తల్లీ తండ్రులే చూసుకోవాలని హితవు పలికారు. చదువుకునే పిల్లలు ఈ ప్రభుత్వం ఎల్లా వేళల అండగా ఉంటుందని తాము కూడా భూమా శోభ నాగిరెడ్డి ట్రస్టు ద్వారా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల మెగా సమావేశం కు పార్టీలకు అతీతంగా అందరికీ ఇన్విటేషన్ ఇవ్వడం జరిగింది కానీ వైసీపీ నాయకులు ఇలాంటి మంచి ప్రోగ్రాం ను బాయికాట్ చేయడం విచారకరమన్నారు. మంచి పనులకు వైసీపీ నేతలు ఎప్పుడు దూరంగానే ఉంటారన్నారు.

## మడకశిర వైసీపీకి నుండి టీడీపీలో చేరిన 8 కుటుంబాలు

మడకశిర (చైతన్యరథం): వైసీపీకి చెందిన ఎనిమిది కుటుంబాలకు చెందిన నేతలు శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. మడకశిర తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో మడకశిర మండలం అమిదాలగొంది పంచాయతీకి చెందిన భాస్కర్ రెడ్డి, కోట్ల రంగెగౌడ్, గోపాలరెడ్డి, రామకృష్ణ ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు ఆ పార్టీ కి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్సీ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన వారిలో మల్లేశప్ప, వాలంటీర్, బాలచంద్ర , వరదరాజులు, నాగిరెడ్డి, వాలంటీర్ రవి, సుబ్బరాయప్ప, నరసప్ప ,దాసప్ప,పసుపు కండువా కప్పుకొని పార్టీలో చేరారు.



